ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 72 | గురువారం 11 డిసెంబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati




# కేంద్రం నిధులు ఖర్చుపెట్టండి

- ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు
- అప్పుల రీ షెడ్యూల్‌తో వడ్డీ భారం తగ్గే ఛాన్స్
- వృద్ధిరేటు పెంచేందుకు అవసరమైన చర్యలు
- గతేడాదితో పోలిస్తే 32 శాతం మేర పెరిగిన ధాన్యం కొనుగోళ్లు..
- ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు..

**అమరావతి, డిసెంబర్ 10 :**

ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు, చేర్పులు జరగాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి శాఖ చేసిన పనులన్నీ తన వద్ద రికార్డు రూపంలో ఉన్నాయని చెప్పారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీల సదస్సు నిర్వహించారు. వృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని దిశానిర్దేశర చేశారు. అధిక వడ్డీలతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని.. అప్పులు రీ షెడ్యూల్ అయితే వడ్డీ భారత తగ్గుందని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏడాదికి రూ. 7 వేల కోట్లు ఆదా అవుతుందని ఆయన వివరించారు. కేంద్ర నిధులను ఖర్చు పెట్టండి.. యూసీలు ఇవ్వండని వారిని కోరారు. ఫైళ్లళ్లను పెండింగులో పెట్టొద్దని మంత్రులు, ఉన్నతాధికారులకు సూచించారు. పని తీరు మెరుగు పరచుకోవాలంటూ వారికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంచేశారు. అనంతపురం వేరుశనగ రైతులకు దేశంలోనే తొలిసారి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. ఆ జిల్లాలో కరవు తీర్చేందుకు ఇజ్రాయెల్ సాంకేతికతను పరిశీలించాం. రాయలసీమలో పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఉండేది. అనంతపురం జిల్లాలో నాణ్యమైన వేరుశనగ పండేలా చర్యలు చేపట్టాం. అన్నా హజారే, రాజేంద్రసింగ్ స్ఫూర్తితో జలసంరక్షణ చేపట్టాం. (మిగతా 2లో)

# మీ డబ్బు.. మీ సొంతం

## అన్‌క్లెయిమ్డ్ మనీ సొంతం చేసుకోండి

## ప్రధాని మోడీ మరోమారు పిలుపు



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 10 :**

అన్ క్లెయిమ్డ్ ఆస్తు విషయంలో ఆర్‌బిఐ ఇటీవలే మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ప్రజల్లో కొంత చైతన్యం వచ్చింది. ఇప్పుడు ప్రధాని మోడీ కూడా తనవంతుగా ప్రచారం మొదలు పెట్టారు. ఇది ప్రజలకు మేలు చేస్తుందన్న భావనలో ఆయన ప్రకటన చేశారు. క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందుకోసం 'మీ డబ్బు.. మీ హక్కు' మూమెంట్‌లో పాల్గొనాలని సూచించారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.3వేల కోట్లు, డివిడెండ్లు రూ.9వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్లను ఆయన పంచుకున్నారు. ప్రతి పౌరుడు తనకు చెందిన సొమ్మును తిరిగి పొందేందుకే ఈ మూమెంట్‌ను ప్రారంభించి నట్లు చెప్పారు. మర్చిపోయిన ఆస్తులను కొత్త అవకాశంగా మార్చుకోండి. ఈ మూమెంట్‌లో భాగం కండి. ఈ ఆస్తుల వివరాలు ప్రజలను ( మిగతా 2లో)

# దేశానికి పట్టు కొమ్మలు

- అధికారుల పనితీరుతోనే గ్రామాల పటిష్టం..
- ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నా...
- ప్రతిభ ఆధారంగా పంచాయితీరాజ్ ఉద్యోగుల ప్రమోషన్లు..
- ఆదాయవనరులు పెంచడంలోనూ ఉద్యోగులే కీలకం..
- పంచాయితీరాజ్ ఉద్యోగుల సమావేశంలో డిప్యూటీ సిఎం పవన్...



**అమరావతి, డిసెంబర్ 10 :**

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పల్లెల కోసమే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా. పదేపదే సమీక్షలు నిర్వహించి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నా అని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ సహకారం, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నామని.. అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పుడు సంస్కరణల ద్వారా పదోన్నతలు ఎలా వచ్చాయో అందరికీ బాగా తెలుసన్నారు. మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో ఆయన మాటామంతీ నిర్వహించారు. ఉద్యోగులు శాఖాపరమైన సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించింది. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి ఓ రేటు పెట్టారు. ఈ పద్ధతిని పూర్తిగా నిర్మూలించాలని చెప్పాను. ( మిగతా 2లో)

## పంచాయతీ అభివృద్ధి అధికారులుగా

# కార్యదర్శులు

## డిప్యూటీ సిఎంకు కృతజ్ఞతలు

**అమరావతి, డిసెంబర్ 10 :**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాఖాపరమైన సమస్యలను ఉద్యోగులు, అధికారులు పవన్‌కు వివరించారు. పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులుగా మార్చడంపై వారు కృతజ్ఞతలు తెలిపారు. డీడీవో వ్యవస్థ ఏర్పాటును స్వాగతించారు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులు లభించడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులను సొంత (మిగతా 2లో)

# వ్యూహం మార్చిన వైసీపీ

- మెడికల్ కాలేజీల పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తున్న వైసీపీ..
- 18 న గవర్నర్‌ను కలవనున్న వైసీపీ శ్రేణులు
- కేంద్ర ఆర్థిక మంత్రిని కలసి ఆందోళన వ్యక్తం చేసిన వైసీపీ ఎంపీలు..



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 10 :**

ఏపీలో మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో నిర్మించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా వైసీపీ నిరసనలు నిర్వహిస్తోంది. కోటి సంతకాల సేకరణ తో ఈ నెల 18న మాజీ సీఎం జగన్ గవర్నర్ తో భేటీ కానున్నారు. ప్రభుత్వం మాత్రం పీపీపీ విధానం సరైనదిగా వాదిస్తోంది. కాగా, ఈ సమయంలో వైసీపీ మెడికల్ కాలేజీల అంశాన్ని కేంద్రం వద్దకు తీసుకెళ్లింది. ఢిల్లీ కేంద్రంగా వైసీపీ తమ ఆందోళన వివరించే ప్రయత్నం చేస్తోంది.ఏపీలో మెడికల్ కాలేజీల అంశం పైన వైసీపీ పోరు తీవ్రతరం చేసింది. ఇప్పటికే అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిరసనలు నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా కోటీ సంతకాల సేకరణ చేసింది. ఈ నెల 18న గవర్నర్ వద్దకు కోటి సంతకాలతో మాజీ సీఎం జగన్ వెళ్లి కలిసేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. కాగా, తాజాగా వైసీపీ ఎంపీల బృందం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ని కలిసి ఆందోళన వ్యక్తం చేశారు.ప్రైవేటీకరణ జరగకుండా చర్యలు తీసుకో వాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ప్రైవేటీకరణ తక్షణమే ఆపాలే సహకరించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటు సంస్థల కు అప్పగించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, దీనివల్ల పేద, గ్రామీణ (మిగతా 2లో)

# గ్రామాల్లో సర్పంచ్‌ల నిర్లక్ష్యంపై

# ఆగ్రహం

## చర్యలకు డిప్యూటీ సిఎం ఆదేశం

**అమరావతి, డిసెంబర్ 10 :**

పంచాయతీరాజ్ సిబ్బంది విషయంలో పలువురు సర్పంచ్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు సిబ్బందితో మాటా మాంతీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారంటూ పవన్ దృష్టికి పంచాయతీ రాజ్ సిబ్బంది తీసుకెళ్లారు. నెలంతా కష్టపడి పని చేసినా జీతాలు, బిల్లుల విషయంలో కొన్ని చోట్ల సర్పంచ్‌లు ఇబ్బందులు పెడుతున్నారని.. సకాలంలో సంతకాలు చేయకపోవడంతో జీతాలు కూడా అందడం లేదని తెలియజేశారు. సర్పంచ్‌లు చెప్పిన విధంగా పంచాయతీ సెక్రటరీలు పని చేస్తూ సిబ్బందిని, కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని పంచాయతీ రాజ్ సిబ్బంది పవన్‌కు తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం.. నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్న సర్పంచ్‌ల జాబితా సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా సర్పంచులు వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. ఇక నుంచి పని చేసిన వారికి ఎక్కడా జీతాలు ఆగకుండా సకాలంలో అందేలా చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు. హెచ్చరికలు చేసిన తరువాత కూడా సర్పంచ్‌లు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# కొడాలి నాని ప్రత్యక్షం

- గుడివాడలో ప్రత్యక్షమైన కొడాలి నాని..
- 18 నెలల విరామం తరవాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి...
- వైకాపా కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే...



**విజయవాడ, డిసెంబర్ 10 :**

సుదీర్ఘ విరామం తర్వాత క్రియాశిల గుడివాడ రాజకీయాల్లో మాజీ మంత్రి కొడాలి నాని ప్రత్యక్షమయ్యారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత పార్టీ కార్యక్రమంలో తొలిసారి పాల్గొన్నారు కొడాలి. ఎన్నికల్లో ఓటమి, అనారోగ్య సమస్యలతో దాదాపు 18 నెలలుగా ప్రత్యక్ష రాజకీయాలకు మాజీ మంత్రి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని.. గవర్నర్‌కు అందించే వినతిపత్రంలో సంతకం చేశారు. ఆపై వినతి పత్రాలను జిల్లా కమిటీకి అందించే పార్టీ శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులతో కొడాలి నాని ఉత్సాహంగా మాట్లాడారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్య అందాలనే మంచి సంకల్పంతో మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటుకు పునుకున్నారని కొడాలి నాని అన్నారు. వైసీపీ పాలనలో ఐదు కళాశాలలు పూర్తి చేయగా... మరో ఐదు కళాశాలల నిర్మాణం తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పేద ప్రజలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, హాస్పిటల్స్ ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని (మిగతా 2లో)

# నేడే పంచాయతీ పోరు

- తెలంగాణలో తొలి విడతలో మొత్తం 189 మండలాలు 4,236 గ్రామ పంచాయతీలు..
- రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు..
- తొలి విడతలో ఓటేయనున్న 56,19,430 మంది ఓటర్లు..
- మధ్యాహ్నమే ఓట్ల లెక్కింపు...ఫలితం ప్రకటన..
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని..



**హైదరాబాద్, డిసెంబర్ 10 :**

తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ పెరిగింది. తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయి. హైదరాబాద్‌లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. గురువారం జరగనున్న తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ( మిగతా 2లో)

# దేశానికి పట్టుకొమ్మలు

(మొదటి పేజీ (తరువాయి)

పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లింపు చేయాలని ఆదేశించానని వెల్లడించారు. పంచాయతీరాజ్ అనుబంధ శాఖల్లో 2లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని అధికారులకు చెప్పా. మంత్రులు, ఎమ్మెల్యేలు సిఫార్సులు కూడా ఆ పరిధిలో ఉంటేనే చెప్పాలని సూచించాను. 10 వేల మందికి పదోన్నతు లు కల్పించాం. పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలి. ఆదాయం పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, వెంకటకృష్ణ వంటి అధికారుల కృషి ప్రశంసనీయం. నా తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగే.. అందుకే ఉద్యోగులపై సానుకూల భావన ఉందని పవన్ అన్నారు. కొన్ని సందర్భాల్లో నిర్ణయం తీసుకుంటే తప్పు.. తీసుకోకుంటే ఒప్పు అయిన పరిస్థితులు ఎదురయ్యాయని చెప్పుకొచ్చారు. అయినా కూడా తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎంగా తన సొంత తెలివి తేటలు ఏమీ కూడా వాడడంలేదన్నారు. బలమైన అధికారులు తనతో ఉన్నారని.. రిఫామ్స్ తీసుకువచ్చి పనిచేశారని అన్నారు. గతంలో చాలా అంశాల్లో పారదర్శకత లేదని తన దృష్టికి తీసుకు వచ్చారని.. సమీక్షల సమయాల్లో చిన్న చిన్న మార్పులు తీసుకువచ్చి పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. తన తండ్రి ఒక ప్రభుత్వ ఉద్యోగి అని.. తనకు ఉద్యోగులంటే ఎనలేని గౌరవం ఉందని పేర్కొన్నారు. ఇంట్లో, ఆఫీసుల్లో ఉద్యోగులకు ఉండే సాధక బాధకాలపై తనకు అవగాహన ఉందని చెప్పుకొచ్చారు. ఉద్యోగులకు ఏమి చేయాలని ఆలోచన చేస్తే.. రిఫామ్స్ తేవాలని అధికారులు చెప్పారని అన్నారు. కష్టపడి పని చేసే వారికి ఎదుగుదల ఎంతో ముఖ్యమని భావించి అమలు చేశామని డిప్యూటీ సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రోడ్లు, మౌలిక వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వారు ఉద్యోగుల ఇబ్బందులను కూడా కనీసం పట్టించుకోలేదన్నారు. తాము ఉద్యోగుల ఇబ్బందులు, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళికలు అమలు చేశామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో దాదాపు రెండు లక్షల మంది అవుట్ సోర్సింగ్‌లో ఉన్నారని.. వీరికి పదోన్నతులు ఎలా చేయాలనే అంశంపై మాట్లాడితే వెంకటకృష్ణ వెనెముకలాగా పనిచేశారని తెలిపారు. నేటికీ మన దగ్గర వ్యవస్థలు బలంగా ఉన్నాయంటే వెంకట కృష్ణ, శశిభూషణ్ లాంటి అధికారులు ఉండటమే కారణమని చెప్పారు. ఇదంతా ఒక్కరు చేసింది కాదని.. అందరూ సమిష్టిగా అధికారుల సమూహం పని చేయడం ద్వారానే ఈ ఫలితాలు వచ్చాయన్నారు. తాను ఎక్కడా జోక్యం చేసుకోలేదని.. క్లీన్ గవర్నెన్స్ కావాలని మాత్రమే అధికారులకు చెప్పానని తెలిపారు. తన తండ్రి తాలూకా అనుభవం తనకు పని చేసింది కాబట్టే.. సీనియారిటీ, క్యాపబులిటీ చూడాలని మాత్రమే చెప్పానన్నారు. బదిలీలు, పదోన్నతులపై అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా సిఫార్సు లెటర్లు ఇచ్చారని.. అయితే వారు సిఫార్సు చేసిన అధికారికి అర్హత ఉంటేనే చేయాలని స్పష్టంగా చెప్పామన్నారు. ఉమ్మడి ఏపీలో కూడా ఈ విధానం అమలు కాలేదని.. ఈ కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అయ్యిందని పవన్ చెప్పారు. పూర్తి పార్యదర్శకంగా పదోన్నతలు చేశామన్నారు. ఇదే స్పూర్తితో గ్రామాలలో మంచి సేవలు అందించాలని కోరుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కూడా సంపదను పెంచిన తర్వాత హక్కుల గురించి, జీతాల పెంపు గురించి మాట్లాడాలని ఉద్యోగులకు తెలిపారు. ఆర్థిక వ్యవస్థ గాడిన పడకుండా.. అన్నీ ఒకేసారి చేయలేం అనేది గుర్తించాలని పవన్ అన్నారు. గ్రూప్ 1 ద్వారా ఎంపీడీఓలు, డీడీలుగా పదోన్నతిని చట్టబద్ధంగా అమలు చేశామని అన్నారు. సీఎం చంద్రబాబు సహకారం వల్లే నేడు ఇంతమందికి పదోన్నతులు కల్పించకలిగామన్నారు. పంచాయతీ కార్యదర్శి పేరును.. పంచాయతీ డెవలప్ మెంట్ ఆఫీసర్‌గా మార్చామని.. 73వ రాజ్యాంగ సూర్తితో గ్రామాలలో డీడీఓ కార్యాలయాలను ప్రారంభించా మన్నారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందితో పని చేసేలా చేశామని చెప్పారు. అన్ని స్థాయిల ఉద్యోగులు ఒకే చోట నుంచి పని చేసేలా సౌకర్యాలు కల్పించామన్నారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేధింపులు రాకుండా చూడాలని సూచించారు. ఉద్యోగులపై దాడి జరిగితే మాత్రం క్షమించేది లేదని.. వారి రక్షణ చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. అది ప్రజాప్రతినిధి అయినా, రాజకీయ నేత అయినా చర్యలు తీసుకుంటామని అన్నారు. తన శాఖ పరిధిలో ఉన్న అధికారిని దూషిస్తే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఉద్యోగులు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పవన్ తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ఉద్యోగులదే కీలక బాధ్యత అని.. మరింత విస్తృతంగా సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం తీసుకు వచ్చిన సంస్కరణలు నేడు ఆరంభం మాత్రమే అని.. ముందు ముందు చట్టబద్ధంగా మరిన్ని సంస్కరణలు చేస్తామని వెల్లడించారు. 'ప్రతి ఉద్యోగి నా శాఖల్లో నా కుటుంబ సభ్యుడే.. ప్రజలకు సేవలు చేయడం మీ వంతు.. మిమ్మల్ని మంచిగా చూడటం మా బాధ్యత. మీకు ప్రమోషన్లు వస్తే ఎంత ఆనందం చూపారో.. మీ వద్దకు వచ్చే పౌరుడు కూడా మీ సేవలు ద్వారా అంతే ఆనందం పొందాలి. తప్పు చేస్తే నాతో సహా ఎవరైనా శిక్షార్హులే అనేది అందరూ గుర్తుంచుకోండి. పంచాయతీరాజ్ శాఖలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించాలని కమిషనర్‌ను కోరుతున్నాను' అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# నేడే పంచాయతీ పోరు


(మొదటి పేజీ (తరువాయి)

ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో మొత్తం 189 మండలాలు, 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు ఎన్నికల పక్రియలో భాగంగా ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, తొలి విడతలో 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. వీరిలో 27,41,070 మంది పురుషులు, 28,78,159 మంది మహిళలు, 201 మంది ఇతరులు ఉన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారని, 60 ప్లటూన్స్ బృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు. ఇందులో 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 93,905 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్నికల పక్రియను పర్యవేక్షించేందుకు 2,489 మైక్రో అబ్జర్వర్లను నియమించారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 45,086 బ్యాలెట్ బాక్సులు వినియోగించనున్నారు. ఓటర్ సౌలభ్యం దృష్ట్యా 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందని కమిషనర్ వెల్లడించారు. మిగతా ఓటర్లు 'టీఎస్ ఈ-పోల్ మొబైల్ యాప్' ద్వారా కూడా తమ ఓటర్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఓటింగ్ కేంద్రం తెలుసుకునేందుకు అదే యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు 3,214 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా.. 31,428 మందిని బైండోవర్ చేసినట్లు, 902 లైసెన్స్ ఆయుధాల డిపాజిట్, రూ.7.54 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహాల స్వాధీనం చేసినట్లు రాణి కుముదిని వెల్లడించారు. నిన్న సాయంత్రం నుంచే మద్యం దుకాణాలు మూసివేశామని ఆమె తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 31 జిల్లాల అధికారులకు మేజిస్ట్రేట్ పవర్స్ ఇచ్చామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం కూడా మంగళవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయభ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర్ణయంలో ఓటు శక్తిని గుర్తించాలని ఆమె అన్నారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా సిబ్బంది పాల్గొనున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు 18 రకాల ఐడి కార్డులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏ రకమైన ఐడి కార్డును పోలింగ్ బూత్ అధికారులకు చూపించిన ఓటు వేయవచ్చునన్నారు. ఇక మంగవారం నుంచి ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్ షాపులన్నీ మూసి వేసినట్లు చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు మేజిస్ట్రియల్ పవర్స్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ఈసీ వివరించారు. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు.

# అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**విజయనగరం, డిసెంబర్ 10 :**

కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చాక చేసిన అప్పులను వేటికి ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. బుధవారం విజయ నగరంలోని జిల్లా వైఎస్సార్సీపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల 50 వేల కోట్లు అప్పులు చేశారని అప్పులను వేటికి ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలనీ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయడం దుర్మార్గమన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు వైద్య విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించాలంటే ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ప్రజలు విద్యావేత్తలు, యువత అందరూ స్వచ్ఛందంగా వచ్చి ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటికరణ కాకుండా సంతకాలు చేశారన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అవినీతి స్వార్థం వారి తాబేదారులకు ఆదాయం కల్పించే మార్గంగా ఎంచుకుందని పేద ప్రజల కోసం కాదన్నారు. దీనిపై ఈ నెల 18న రాష్ట్ర గవర్నర్ ను కలిసి కోటి సంతకాలను సేకరణ పత్రాలను అందజేస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో 17 మెడికల్ కళాశాలకు 8000 కోట్లు అవసరమని ఇప్పటికే 1800



కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, మిగతా 6500కోట్లు ఖర్చు పెడితే 17 కళాశాలలో ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 నెలల కాలంలో 2,50,000 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఆ ఖర్చులకు దేనికి ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వైయస్సార్సీపి విజయనగరం జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యేలు కోలగట్ల వీరభద్ర స్వామి, బొత్స అప్పల నరసయ్య, సంబంగి వెంకట చినప్పలనాయుడు, బడ్డుకొండ అప్పలనాయుడు, కడుబండి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు..

# మీ డబ్బు.. మీ ఇష్టం

(మొదటి పేజీ (తరువాయి)

ఆశ్చర్యపరుస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ.. ఇవన్నీ ఎన్నో కుటుంబాలు కష్టపడి కూడబెట్టిన పొదుపు, పెట్టుబడులను సూచిస్తున్నాయని ప్రధాని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇప్పటికే రూ.2వేల కోట్ల విలువైన ఆర్థిక ఆస్తులను ఈ ఏడాది అక్టోబరు, నవంబరుల్లో అర్హులైన హక్కుదార్లకు అందించామని చెప్పారు. అనేక కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న బ్యాంకు డిపాజిట్లు, బీమా, డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, పింఛన్ లాంటి ఆర్థిక ఆస్తులను సంబంధిత హక్కుదారులకు, చట్టబద్ధ వారసులకు అందించాలన్న లక్ష్యంతో 'యువర్ మనీ, యువర్ రైట్' కార్యక్రమాన్ని అక్టోబరు 4న దేశవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా ప్రజాప్రతినిధులు, జిల్లా పాలనా అధికారులు, ఆర్థిక సేవల అధికారులతో అక్టోబరు నుంచి డిసెంబరు 5 వరకు 477 జిల్లాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి.. ప్రజలకు అవగాహన కల్పించినట్లు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ ఇప్పటికే వెల్లడించారు. ఆర్థిక సంస్థల్లో ఉండిపోయిన తమ ఆర్థిక ఆస్తులను పొందేందుకు అనుసరించాల్సిన విధివిధానాలను తెలిపి, సందేహాలను పరిష్కరించడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించే విషయాలను ప్రధాన ప్రాంతీయభాషల్లోనే అందించామని వెల్లడించారు. తక్కువ సమయం నిడివితో వీడియో సందేశాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించామని మంత్రి తెలిపారు. ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏ, ఐఈపీఎఫ్‌ఏ లాంటి ఆర్థిక రంగ నియంత్రణ సంస్థలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయని వివరించారు. ప్రజలు తమ అన్÷-లకెయిమ్డ్ ఆర్థిక ఆస్తులను కనుగొనడంలో ఆర్‌బీఐ 'ఉద్గమ్', ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా', సెబీ 'మిత్రా' సమర్థంగా ఉపయోగపడుతున్నాయని మంత్రి తెలిపారు.

# కేంద్రం నిధులు ఖర్చు పెట్టండి

(మొదటి పేజీ (తరువాయి)



రాయలసీమలో ఇప్పుడు భూగర్భజలాలు పైకి వచ్చాయి. భూగర్భజలాలు 3 మీటర్లకు చేరితే ఖర్చుపెట్టే బ్జడెట్ తగ్గుతుంది. సౌరశక్తి వినియోగించుకుంటే విద్యుత్ డిమాండ్ బాగా తగ్గుతుంది. ఈ ఏడాది కరెంట్ ఛార్జీలు పెంచం. దేశంలో ఇండస్ట్రియల్ పార్కులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం మనదే' అని చంద్రబాబు అన్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. 23 జిల్లాల్లో ఇప్పటి వరకూ 18.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు వివరించారు. గతేడాదితో పోలిస్తే 32 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు పెరిగాయని ఈ సందర్భంగా తెలిపారు. మొత్తం 2,606 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రొక్యూర్‌మెంట్ పక్రియ జరుగుతున్నదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద 7.89 కోట్ల గోనె సంచులను రైతులకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలోనే రూ.4,085 కోట్ల మేర చెల్లింపులు జరిపినట్లు పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ ఏడాది మొత్తంగా 50.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్న ఈ సమీక్షా సమావేశంలో వివరించారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తోపాటు వ్యవసాయ, పౌరసరఫరాలు, ఆర్థిక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో వివిధ శాఖలపై ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు, కార్యదర్శులు, పలు విభాగాల అధిపతుల పాల్గొన్నారు.

# ఇంటికో పారిశ్రామిక వేత్త కాదు

## ఎస్సీ,ఎస్టీ పారిశ్రామిక వేత్తల సబ్సిడీ చెల్లించండి

## దీక్షా శిబిరం వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు



**గుంటూరు, డిసెంబర్ 10 :**

ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల సబ్సిడీ విడుదలపై ప్రభుత్వం వెంటనే కళ్ళు తెరవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మంగళగిరి ఏపీఐఐసీ భవనం గేటు వద్ద రాష్ట్రవ్యాప్తంగా 8,000 మంది ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 100 శాతం సబ్సిడీ చెల్లించాలని ఏపీ జేఏసీ ఆధ్వర్యంలోనిరవధిక ధర్నా చేపట్టారు. ఈ శిబిరాన్ని సందర్శించిన శ్రీనివాసరావు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఇంటికొక పారిశ్రామిక వేత్తను చేస్తానని చంద్రబాబు నాయుడు చెప్పటం బాగానే ఉందని, ఉన్న ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఇవ్వవలసిన సబ్సిడీలను విడుదల చేయాలని అన్నారు. విడుదల చేయకపోవడం వలన పారిశ్రామికవేత్తలు వీధుల బయట తిరుగుతూ ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. ఏ రకమైన సహాయ సహకారాలనైనా అందిస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సబ్సిడీలు చెల్లిస్తారని ఆశపడ్డారని? కానీ క్రమక్రమంగా అవి ఆవిరై పోయాయని తెలిపారు. దీంతో పారిశ్రామికవేత్తలుగా ఉన్న ఎస్సీ ఎస్టీ మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి దుర్భర పరిస్థితి ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు. చంటి పిల్లలతో ఇక్కడకు వచ్చి ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గత ఐదు సంవత్సరాలుగా రావలసిన చెల్లింపులు రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇక్కడకు వచ్చినవారిని వాష్ రూములకు కూడా పోనివ్వకుండా అధికారులు వారిపై జులుం ప్రదర్శించడం దారుణమన్నారు. కులవివక్ష చూపుతున్నారని విమర్శించారు. కనీసం మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం దారుణమన్నారు. ఇక్కడ కూర్చొని అన్నం తింటున్న ప్లేట్లను విసిరి వేయడం దారుణమైన చర్య అన్నారు. కనీసం మానవ హక్కుల కూడా లేకుండా ఇక్కడ అధికారి యంత్రాంగం ఉందని ధ్వజమెత్తారు. వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ఇక్కడ ఉన్నది ప్రజాస్వామ్య ప్రభుత్వమా? అగ్రవర్ణ ప్రభుత్వమా అని ప్రశ్నించారు. పెద్ద కంపెనీలకు వందల కోట్ల రూపాయలను పూర్తిగా చెల్లించడం జరిగిందని అన్నారు. దీన్ని బట్టి చూస్తే సామాజికంగా అణిచివేసేందుకు ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. 600 కోట్ల రూపాయలు చెల్లించడానికి డబ్బులు లేకపోవడం దారుణమన్నారు. గూగుల్ కు 22 వేల కోట్ల రూపాయలు ఇవ్వడానికి ఎక్కడ నుంచి వచ్చాయని ఆయన ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా పరిపాలన చేస్తున్నామని చెప్పే రాష్ట్ర ప్రభుత్వం పార్టీ లాగా చూడడం దారుణమని నెల్లూరులో పెంచలయ్యను హత్య చేసినా ఖండించలేని పరిస్థితిలో హోం మంత్రి ఉన్నారని అన్నారు. అలాంటి హోం మంత్రి ఇక్కడ మహిళలను అవమానపరుస్తున్నప్పటికీ పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ సమస్యను సామాజికంగా అణగారిన ప్రజల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తెలియజేస్తుందని అన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి మాట్లాడుతూ ?. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 100 శాతం రాయితీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనే కెవిపిఎస్ తరఫున ఈ శాఖ ఉన్నతాధికారులకు లేఖలు కూడా రాయడం జరిగిందని అన్నారు. సిపిఎం నాయకులు కూడా లేఖలు రాశారని అన్నారు. అయినప్పటికీ ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. రాయితీలు విడుదల చేసే వరకు ఇక్కడే ఉండి సాధించుకోవాలని వి.శ్రీనివాసరావు కోరారు.

# కార్యదర్శులు

(మొదటి పేజీ (తరువాయి)

మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలని కోరారు. గ్రామ సచివాలయ ఉద్యోగులను పంచాయతీ విభాగం నుంచి వేరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీరాజ్‌శాఖలోనే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పెట్టడం సరికాదని పవన్ దృష్టికి తీసుకెళ్లారు. జోనల్ వ్యవస్థలో కొన్ని ఉద్యోగాల పదోన్నతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన ముందు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, రేవు ముత్యాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వ్యూహం మార్చిన వైసీపీ

(మొదటి పేజీ (తరువాయి)

ప్రాంతాల విద్యార్థులు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్య అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఎంపీలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కాలేజీల భూములను తక్కువ ధరలకు ప్రైవేటు సంస్థలకు లీజ్ ఇవ్వాలనే ఆలోచనలు కూడా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయని, ఇదే సమయంలో ప్రభుత్వ వైద్య సేవలలో నాణ్యత లోపించి, సామాన్య ప్రజలకు వైద్యం దూరం అవుతుందని వివరించారు. వైసీపీ హయాంలో ఏర్పాటు చేసిన 17 కొత్త మెడికల్ కాలేజీలలో 7 ఇప్పటికే పూర్తి చేసి, పేద మరియు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్యను అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం ఎంపీలు మంత్రికి గుర్తుచేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజల ఆందోళన వ్యక్తమవుతున్నదని, ఇప్పటివరకు ఒక కోటి కంటే ఎక్కువ సంతకాలు సేకరించబడినట్లు ఎంపీలు వివరించారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలంటూ వైయస్ఆర్‌సీపీ ఎంపీలు కేంద్ర మంత్రిని విజ్ఞప్తి చేశారు.

# పరకామణి కేసులో చట్ట ప్రకారం చర్యలు

**అమరావతి, డిసెంబర్ 10 :**

తిరుమల పరకామణి చోరీ కేసులో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చోరీ కేసులో ఎన్వీఆర్ నమోదు చేసి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకొనేందుకు సీఐడీ, ఏసీబీ డీజీలకు హైకోర్టు వెసులుబాటు కల్పించింది. చోరీ కేసు లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంతో పాటు నిందితుడు రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు కొనసాగించాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసేందుకు సేకరించిన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు సూచించింది. టీటీడీ అప్పటి ఏవీఎస్వో వై. సతీష్ కుమార్ పోస్టుమార్టం సర్టిఫికేట్‌ను సీల్డ్ కవర్లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందజేయాలని సీఐడీని ఆదేశించింది. కేసు దర్యాప్తులో భాగంగా సేకరించిన సమాచారాన్ని అవసరమైన మేరకు ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌తో పంచుకోవాలని స్పష్టీకరించింది. సీఐడీ, ఏసీబీ డీజీలు దాఖలు చేసిన నివేదికలను పరిశీలించిన అనంతరం హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం ఈనెల 16కు వాయిదా వేసింది.

# కొడాలి నాని ప్రత్యక్షం

(మొదటి పేజీ (తరువాయి)

మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ కుట్రను అడ్డుకునేందుకు మాజీ సీఎం జగన్ ప్రజలతో కలిసి పోరాటాన్ని మొదలుపెట్టారన్నారు. ఈూము తలపెట్టిన ఉద్యమానికి ప్రజల నుంచి చక్కటి స్పందన వచ్చిందని చెప్పారు. ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాభిష్టానికి అనుకూలంగా వ్యవహరించాలని కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఉద్యమంలో తాము సేకరించిన వినతి పత్రాలను వైసీపీ అధినేత జగన్ నాయకత్వంలో గవర్నర్‌కు అందజేయనున్నట్లు మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు.

# రాహుల్ జర్మనీ పర్యటన

## బిజెపి విమర్శలపై ప్రియాంక ఎద్దేవా మోడీ సగం పనిదినాలు విదేశాల్లోనే అంటూ విమర్శలు



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 10 :**

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబర్ 15 నుంచి 20 వరకు జర్మనీలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగుతుండగా.. రాహుల్ విదేశీ పర్యటనపై బిజెపి నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. రాహుల్ ఈజ్ ఎల్ఓపి అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ పేరుతో కామెంట్లు చేస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై ప్రియాంక గాంధీ స్పందించారు. దేశ ప్రధాని మోడీ సగం పనిదినాలు దేశం బయటే గడుపుతున్నారని బిజెపి నేతలకు కౌంటర్ ఇచ్చారు. డిసెంబర్ 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాహుల్ గాంధీ జర్మనీలో భారతీయులతో భేటీకానున్నారు. ఈ పర్యటనలో ఆయన జర్మనీ మంత్రుల్ని కూడా కలవనున్నారు. రాహుల్ ఈజ్ ఎల్‌వోపీ అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ అని బీజేపీ పేర్కొన్నది. విదేశీ నాయకుడు తన నచ్చిన అంశాన్ని చేస్తున్నారని, విదేశీ టూరుకు వెళ్తున్నారని, శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 19వ తేదీ వరకు ఉన్నాయని, కానీ రాహుల్ గాంధీ మాత్రం డిసెంబర్ 15 నుంచి 20 వరకు జర్మనీకి వెళు తున్నట్లు బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల సమయంలోనూ రాహుల్ విదేశాల్లో ఉన్నారని, జంగిల్ సఫారీ చేసినట్లు ఆరోపించారు. ఈూహుల్ గాంధీ పర్యటనపై అనేక విమర్శలు వస్తున్న సమయంలో.. ప్రియాంకా గాంధీ స్పందించారు. దేశం బయటే తన సగం దినాలను ప్రధాని మోదీ గడిపేస్తున్నారని, మరి ప్రతిపక్ష నేతపై ఎందుకు ప్రశ్నలు వేస్తున్నారని ప్రియాంకా కౌంటర్ ఇచ్చారు. జర్మనీ టూరులో రాహుల్ గాంధీతో, కాంగ్రెస్ సీనియర్ నేత శ్యామ్ పిట్రోడా కూడా వెళ్తున్నారని బల్వీందర్ సింగ్ తెలిపారు.

## వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు తరలిరండి

*మండల బిజెపి నాయకులు ..*

**కనేకల్, డిసెంబర్ 10:**
దేశ మాజీ ప్రధాని అజాతశత్రువు జనహృదయనేత అటల్ బిహారి వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు నాయకులు తప్పక హాజరుకావాలని మండల బిజెపి అధ్యక్షుడు కురబతిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ యాదవ్, కొత్త వన్నూరు స్వామి యాదవ్ కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మరియు జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ఆదేశాల మేరకు ఈనెల 12వ తేదీ అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని కూటమి పార్టీలు, ఇతర పార్టీల సైతం హాజరవుతాయని అన్నారు.టిడిపి మండల అధ్యక్షుడు ఏ వన్నారెడ్డి , క్లస్టర్ ఇంచార్జ్, ఉప్పర సంఘర చైర్మన్ ఆనంద్ రాజ్, సహకార బ్యాంక్ అధ్యక్షుడు చంద్ర శేఖర్ గుప్తా, మాజీ టిడిపి కన్వీనర్ కు లాలెప్ప, కలేకుర్తి సుదర్శన్ మార్కెట్ యడ్ చైర్మన్ చాంద్ బాషా, టిడిపి పట్టణ అధ్యక్షుడు అనిల్ చౌదరి, టిడిపి యూత్ లీడర్ అధ్యక్షుడు బాయి నేని నవీన్, బిజెపి సీనియర్ జేష్ట కార్యకర్త అయోధ్య రామిరెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు రవిచంద్ర, నాగరాజు, బజరంగ్దళ్ నాయకుడు రమేష్ పాల్గొన్నారు.



ఉప్పర సగర సంగం చైర్మన్‌ను ఆహ్వానిస్తున్న బిజెపి నాయకులు



టిడిపి మండల అధ్యక్షుడు ఎ.వన్నారెడ్డిని ఆహ్వానిస్తున్న బిజెపి నాయకులు

## మోదీతోనే దేశ ప్రజలకు సుపరిపాలన

*అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణను విజయవంతం చేద్దాం.*

**బెళుగుప్ప, డిసెంబర్ 10:**
ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశంలోని ప్రజలకు సుపరిపాలన అందుతుందని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దగ్గుబాటి సౌభాగ్య పేర్కొన్నారు. బుధవారం బెళుగుప్ప అవధూత శ్రీ ఎర్రితాత ఆలయ ప్రాంగణంలో కూటమి నాయకుల సమావేశం జరిగింది. ఈనెల 12వ తేదీ శుక్రవారం జిల్లా కేంద్రమైన అనంతపురం గుత్తి రోడ్డులో దేశ దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ,అటల్, మోదీ సుపరిపాలన యాత్ర, కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామంటూ ఆహ్వానాన్ని అందించేందుకు బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దగ్గుబాటి సౌభాగ్య వచ్చారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికలతో పాటు స్టిక్కర్ల పంపిణీ, పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పూజారి మధు,టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున,బీజేపీ నాయకులు దగ్గుపాటి శ్రీరాములు, బిజెపి సీనియర్ నాయకులు రామలింగయ్య, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు అభిరామ్, చంటి తదితరులు పాల్గొన్నారు.



వాజ్‌పేయి విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రికలు అందిస్తున్న బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దగ్గుబాటి సౌభాగ్య



వాజ్‌పేయి విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రికలు, పోస్టర్ల ఆవిష్కరిస్తున్న బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దగ్గుబాటి సౌభాగ్య, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయండి

*సిపిఐ రాప్తాడు నియోజకవర్గం సహాయ కార్యదర్శి కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ..*

**ఆత్మకూరు, డిసెంబర్ 10:**



అనంతపురం నగరంలోని లలిత కళాపరిషత్‌లో ఈనెల 1న జరుగు సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ రాప్తాడు నియోజకవర్గం సహాయ కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవేడుకలలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లాలో ఈ 100 సంవత్సరాల కాలంలో కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసిన ఆణిముత్యాలు లాంటి కమ్యూనిస్టు యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ 100 సంవత్సరాలలో అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. సిపిఐ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అగ్ర భాగాన నిలిచిందని, ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక న్యాయం కోసం, ఉద్యమిస్తూనే మత ఉన్మాధ విధానాలను ఎండగట్టింది అన్నారు. జిల్లాలో లక్షలాది ఎకరాల భూమి పేదలకు పంచింది అన్నారు. భూస్వాములకు ఎదురొడ్డి పేద ప్రజలకు దాదాపు లక్ష ఎకరాల భూమిని పంచిన ఘనత సిపిఐది అన్నారు. అంతేకాకుండా సాగునీరు, తాగునీరు సాగునీటి ప్రాజెక్టుల కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై, కృష్ణ జలాలు కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ పార్టీని అనంతపురం జిల్లాలో తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖర్ రెడ్డి బలోపేతం చేశారన్నారు. అనంతర కాలంలో ఐదు కళ్ళు సదాశివన్ వీకే ఆదినారాయణ రెడ్డి జిల్లాలో పేదల కోసం అలుపెరుగని ఎన్నో పోరాటాలను నిర్వహించారన్నారు. 1948 సంవత్సరంలో సిపిఐ పార్టీ మొదటి జిల్లా మహాసభ ఉరవకొండలో నిర్వహించడం జరిగిందన్నారు. ఎంతోమంది యోధులు కమ్యూనిస్టు పార్టీల నియోజకవర్గం లో దాదాపు 49 మంది కమ్యూనిస్టు ఉద్యమంలో పని చేసిన ఆణిముత్యాల కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కుటుంబాల అందరికీ కూడా డిసెంబర్ 11న జరిగే శతాబ్ది ఉత్సవాల్లో సత్కరించడం జరుగుతుందన్నారు. అనంతపురంలో జరిగే ఈ ఉత్సవాలకు పార్టీ శ్రేణులు ఆత్మకూరు మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలోపెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

# పరారీలో ఉన్న శెనగల వ్యాపారి అరెస్ట్

**రిమాండ్‌కు తరలింపు.. యస్ఐ శివ..**

**బెళుగుప్ప, డిసెంబర్ 10:**
రైతుల నుంచి సుమారు 2.68 కోట్ల పప్పుశనగ, ధనియాలు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా పరారీలో ఉన్న శెనగల వ్యాపారి విక్రమ్‌ను ఎట్టకేలకు బుధవారం గుండ్లపల్లి క్రాస్ వద్ద పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో యస్ఐ శివ కేసుకు సంబంధించిన వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బెళుగుప్పకు చెందిన శనగల వ్యాపారి విక్రమ్ గత కొన్నేళ్లుగా మండలంలోని వివిధ గ్రామాల్లో రైతుల నుంచి పప్పు సెనగ, ధనియాలు పంటలను కొనుగోలు చేసి వ్యాపారం చేస్తూ ఉండేవాడు. అయితే గత 3 సంవత్సరాల క్రితం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతుల వద్ద నుంచి సుమారు 2.68 కోట్ల రూపాయల విలువగల పప్పు సెనగ పప్పుసెనగ, ధనియాలను కొనుగోలు చేసి రైతులకు డబ్బులు ఇవ్వకుండా పరారీ అయ్యాడు.ఈ విషయంలో గత మార్చి నెలలో రైతులు తమకు డబ్బులు ఇవ్వకుండా పరారీ లో ఉన్నాడని, తమకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారన్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో గుంతకల్లు డిఎస్పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టామన్నారు.



శెనగల వ్యాపారి విక్రమ్ అరెస్ట్ వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై శివ

కేసు దర్యాప్తులో భాగంగా బుధవారం తమకు రాబడిన సమాచారం మేరకు మండల పరిధిలోని గుండ్లపల్లి క్రాస్ వద్ద ఎస్సై శివ, సిబ్బంది నాగభూషణ, మహమ్మద్ పరారీ లో ఉన్న నిందితుడు శనగల వ్యాపారి విక్రమ్ ను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామన్నారు. రిమాండ్ నిమిత్తం కళ్యాణదుర్గం కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ శివ తెలిపారు.

## వైకాపా జిల్లా కార్యాలయానికి సంతకాల పత్రాలు తరలింపు

**తాడిపత్రి, డిసెంబర్ 10:**
ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా తాడిపత్రి నియోజకవర్గంలో సేకరించిన సంతకాల పత్రాల బాక్సులను బుధవారం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి జెండా ఊపగా ర్యాలీగా అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలాయానికి తరలించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా తాడిపత్రి నియోజకవర్గంలో దాదాపు 40,000 సంతకాల వినతి పత్రాలను సేకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గ పరిశీలకులు నార్పల సత్యనారాయణ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వాహనంలోకి సంతకాల బాక్స్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



సేకరించిన సంతకాల బాక్సులు

## ఓఎంసి ప్రాంతంలో పర్యటించిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి

**డి హిరేహాళ్, డిసెంబర్ 10:**
వివాదాస్పద ప్రాంతమైన ఓబుళాపురం మైనింగ్ ప్రాంతంలో చోటుచేసుకున్న అక్రమ మైనింగ్ తవకాలు, రాష్ట్ర సరిహద్దుల బౌండరీలు ధ్వంసాలు, ఫారెస్ట్ బౌండరీలు చెరిపివేత, మైనింగ్ ప్లీజ్ బౌండరీలు, గ్రామాల సరిహద్దుల బౌండరీలు వంటి ధ్వంసం జరిగిన వివాదంపై కన్నెర చేసిన భారత సుప్రీంకోర్టు సీరియస్‌గా పరిగణించింది. నిజాలు నిగ్గు తేల్చడానికి ఏర్పాటుచేసిన సర్వే బృందం కమిటీ చైర్మన్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుదాన్సు దులియా బృందం బుధవారం సాయంత్రం ఓబులాపురం మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించింది. సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర రాష్ట్ర వివిధ శాఖల అధికారులు బృందం ఓబులాపురం హెచ్ సిద్దాపురం గ్రామాల సమీపంలో ఉన్న వై మహాబలేశ్వరప్ప మైనింగ్, అనంతపురం మైనింగ్ కార్పొరేషన్, ఓబులాపురం మైనింగ్ 1, ఓబులాపురం మైనింగ్2, బళ్లారి ఐరన్ ఓర్ మైనింగ్ కంపెనీ, అంతర్ గంగమ్మ మైనింగ్ వంటి ఆరు మైనింగ్ ప్రాంతంలో సర్వే బృందం అధికారులు గత 15 రోజుల నుండి అత్యాధునిక పరికరాలతో ఫారెస్ట్ బౌండరీలు మైనింగ్ లీజు బౌండరీలు, ఆంధ్ర కర్ణాటక రాష్ట్ర సరిహద్దుల బౌండరీలు వద్ద సర్వే చేపట్టారు. సర్వే పనులు పరిశీలించడానికి సర్వే బృందం కమిటీ చైర్మన్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుదాన్సు దులియా తోపాటు రాష్ట్ర పదాధికారులు ఓబులాపురం మైనింగ్ ప్రాంతానికి చేరుకున్నారు. ముందుగా ఓబులాపురం గ్రామం పరిధిలో ఉన్న ఐదు మైనింగ్ ప్రాంతాలను అలాగే అటవీ ప్రాంత ప్లీజ్ బౌండరీలను వారు పరిశీలించారు. మైనింగ్ ప్రాంతంలో చేపట్టిన సర్వే పనులు విషయమై సర్వే బృందం కమిటీ చైర్మన్ ను మీడియా బృందం కోరిన మీడియాని పట్టించుకోకుండా మైనింగ్ ప్రాంతాలను పరిశీలించి సర్వే బృందం వెళ్లిపోయింది.



సర్వే బృందం అధికారులతో మాట్లాడుతున్న కమిటీ చైర్మన్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుధన్సు దులియా



సర్వే బృందం అధికారులతో మాట్లాడుతున్న కమిటీ చైర్మన్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుధన్సు దులియా

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

**యాడికి, డిసెంబర్ 10 :**
యాడికి మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్‌లో బుధవారం అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో సర్పంచ్ పందు అనురాధ, కూటమి నాయకులు నిర్వహించారు. యాడికి మండల కేంద్రంలో చాలా నెలల నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు అందించారు. అయితే రెండు రోజుల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు పటుబట్టడంతో మెయిన్ బజార్‌లోని కమలపాడు ఆటోస్టాండ్ వద్ద తహసిల్దార్ ప్రతాపరెడ్డి స్థలంను పరిశీలించి విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇచ్చారు మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు జెసిపి సహాయంతో పనులు ప్రారంభం చేయడంతో వాటిని కొందరు అభ్యంతరం తెలపడంతో బుధవారం తిరిగి ఎమ్మార్పీఎస్ నాయకులు మండల నాయకులు తహసీల్దార్‌తో చర్చించి బస్టాండ్ సర్కిల్‌లోని శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం పక్కన స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సమ్మతించారు. జెసిపితో పనులు ప్రారంభించగా శ్రీకృష్ణదేవరాయల కమిటీ సభ్యులు నాలుగు అడుగులు దూరం వదలాలపి తెలపడంతో రెండు అడుగులు విడిచి వేసుకుంటామని ఆ పక్కన రోడ్డు ఉండడం వలన ప్రజలకు ఇబ్బంది ఉంటుందని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారుజ. రెండువర్గాల మధ్య స్వల్ప వాదనలు జరిగాయి. దీంతో పోలీసులు ఇరువర్గాల వారికి నచ్చచెప్పి తాసిల్దార్ ప్రతాపరెడ్డి వారిని పిలిపించి సమస్య రాకుండా చూస్తాలని హామీ ఇవ్వడంతో వారు వెనక్కి తిరిగి వెళ్లారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు పిల్లర్లు వేసి పనులు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందు అనురాధ. సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు పుల్లయ్య. శ్రీరాములు. నరసింహులు. సుబ్బరాయుడు. సూర్యుడు ప్రసాద్. బాలు. మురళి. పత్తికొండ నరసింహులు. చిరంజీవి. కుల్లాయప్ప.సాగర్. రామాంజనేయులు. కూటమి నాయకులు పాల్గొన్నారు.



యాడికిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న సర్పంచ్ పందు అనురాధ ,ఎమ్మార్పీఎస్ నాయకులు



అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కోసం తవ్విన దృశ్యం. శ్రీకృష్ణదేవరాయల కమిటీ సభ్యులు, ఎంఆర్‌పిఎస్ నాయకుల వాగ్వివాదం



శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## షాపింగ్ గదుల నిర్మాణానికి భూమిపూజ

*ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ..*

**తాడిపత్రి, డిసెంబర్ 10:**
మునిసిపల్ షాపింగ్ గదుల నిర్మాణానికి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. పట్టణంలోని జేసీ నాగిరెడ్డి మునిసిపల్ కాంప్లెక్స్ వెనుక 75 లక్షలతో షాపింగ్ గదుల నిర్మాణాలకు శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి భూమిపూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శివరామకృష్ణ, అధికారులు, కౌన్సిలర్లు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, జేసీ అభిమానులు పాల్గొన్నారు.



ఓటరు సర్వే నిర్వహిస్తున్న వీఎల్ఓ శర్మాస్

## రక్తసంబంధీకుల ఓటరు మ్యాపింగ్ సర్వే

**కనేకల్, డిసెంబర్ 10 :**
కనేకల్ పట్టణంలోని బస్టాండ్ పరిసర ప్రాంతంలో రక్తసంబంధీకుల ఓటర్ మ్యాపింగ్ సర్వే బుధవారం డిఎల్ఓ నిర్వహించారు. ఈసర్వేను 129 బూత్ నంబర్ పరిధిలో ఫ్రోజని ఆధ్వర్యంలో చేపట్టారు.బస్టాండ్ ఏరియాలోని అన్ని వీధులను కవర్ చేస్తూ, ఇంటి ఇంటికీ వెళ్లి ఓటర్ల రక్తసంబంధ వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా సచివాలయానికి చెందిన బూత్ లెవెల్ సర్వే ఆఫీసర్ శర్మాస్ 129 బూత్ కన్వీనర్ అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సర్వే ద్వారా కుటుంబాల మధ్య రక్తసంబంధాలను ఆధారంగా చేసుకుని ఓటర్ డేటాను అప్‌డేట్ చేయడం, భవిష్యత్ ఎన్నికల్లో సమగ్ర ఓటర్ జాబితా తయారీకి ఉపయోగపడేలా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.



భోగాలకట్ట గ్రామానికి కొత్త పంచాయితీ వార్డ్ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి సుమలత

## కొత్త పంచాయితీ ఏర్పాటుపై వార్డుసభ్యుల అభిప్రాయాల సేకరణ

**యాడికి, డిసెంబర్ 10 :**
యాడికి మండల పరిధిలోని నగురూరు గ్రామ పంచాయతీలోని భోగాలకట్ట గ్రామంను ప్రత్యేక పంచాయతీ చేయాలా వద్దా అనే విషయంపై బుధవారం గ్రామపంచాయతీ సెక్రటరీ సుమలత ఆధ్వర్యంలో వార్డు సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. వైసీపీకి చెందిన సర్పంచ్ రుక్మానందరెడ్డి, ఐదుగురు వార్డు సభ్యులు భోగాలకట్ట ప్రత్యేక పంచాయతీ అవసరం లేదని చెప్పారు. భోగాల కట్ట గ్రామానికి పంచాయతీ చేయాలని ముగ్గురు



అయ్యప్ప స్వామి ఆలయాభివృద్ధికి రెండు లక్షల విరాళం అందించిన అయ్యప్ప గురుస్వాములు

## అయ్యప్ప స్వామి ఆలయం అభివృద్ధికి 2 లక్షల విరాళం

*గురుస్వాముల దాతృత్వం..*

**కనేకల్లు, డిసెంబర్ 10 :**
కనేకల్ మండల కేంద్రంలోని చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధి కొరకు రెండు లక్షల రూపాయలను చిక్కన్న, నాగప్ప గురుస్వాములు ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం నగదు అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు నాగభూషణ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవాలయము నందు అన్నదాన సత్రం కొరకు దాదాపు 15 చదరాలతో 25 లక్షలతో నూతన భవనాన్ని నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయించామన్నారు. సహాయార్థం చిక్కన్న గురుస్వామి లక్ష రూపాయలు నాగప్ప గురుస్వామి లక్ష రూపాయలు అందించారన్నారు. దాతలు ముందుకు వచ్చి చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ సెక్రెటరీ సోమశేఖర్ రెడ్డి ట్రెజరర్ సుధాకర్ సాయి చరణ్ మణికంఠ గోపాల్ స్వామి లింగరాజు మణికంఠ వినయ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.


ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న ఏవో భారతి, ధర్మవరం ఎడిఎ లక్ష్మీ నాయక్

# ఎరువుల దుకాణాల తనిఖీ

**ఏవో భారతి, ధర్మవరం ఎడిఎ లక్ష్మీ నాయక్ ..**

**తనకల్లు, డిసెంబర్ 10:**
తనకల్లు , కొక్కంటి క్రాస్‌లో ఎరువుల దుకాణాలను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏవో భారతి, ధర్మవరం ఎడిఎ లక్ష్మీ నాయక్ ఆకస్మిక తనిఖీలో భాగంగా ఎరువుల ధరల పట్టికను దుకాణంలో పెట్టాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్, డీబీట ఖచ్చితంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఎఓ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# రేపు బత్తలపల్లి మండల సర్వసభ్య సమావేశం

**ఎంపీడీవో నరసింహనాయుడు..**

**బత్తలపల్లి, డిసెంబర్ 10 :**
బత్తలపల్లి మండల సర్వసభ్య సమావేశంను శుక్రవారం ఎంపీపీ బగ్గిరి త్రివేణి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నరసింహనాయుడు తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీఓ కార్యాల సమావేశ మందిరం నందు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు అందరూ తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో తప్పకుండా రావాల్సి ఉంటుందన్నారు.





వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఇ వీరేష్

# ఇద్దరిపై చీటింగ్ కేసు నమోదు

**ఎస్ఇ వీరేష్..**

**రొళ్ల, డిసెంబర్ 10 :**
రొళ్ల మండలం రత్నగిరి గ్రామంలో 2023లో ఆర్డీటీ, డ్వాక్రా మహిళల సంఘాల సభ్యులతో అడివేశ్ అనే వ్యక్తి సహకారంతో వన్నూర్ స్వామి, పి.శ్రీనివాస్ రావు అనే ఇద్దరు వ్యక్తులు రూ.2 లక్షలు వసూలు చేసుకొని వాడుకొని తిరిగి చెల్లించకుండా ఇంత వరకు ఇద్దరు వ్యక్తులు డబ్బులు వెనక్కి చెల్లించకపోవడంతో అడివేశ్ స్థానిక పోలీస్ స్టేషన్ లో బుధవారం పిర్యాదు చేశారు. దింతో ఇద్దరు వ్యక్తుల పై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ ఐ ఇదాయితుల్లా తెలిపారు.

# 15న చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయండి

**రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ ప్రచార కార్యదర్శి శ్రీనివాస్..**

**రొళ్ల, డిసెంబర్ 10 :**
ఈనెల 15న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఎం ఆర్ పి ఎస్ ప్రచార కార్యదర్శి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఈనెల 17,18 తేదీల్లో ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ నిబంధనలు పార్లమెంట్ లో సవరించి ఎస్ సి, ఎస్ టి, బిసి,మైనారిటీలకు 80 శాతం రిజర్వేషన్ లు అమలు పరచాలి మహిళాలకు 33 శాతం చట్టసభల్లో రిజర్వేషన్ లు అమలు పరచాలని కోరుతూ నిర్వహించే ధర్నా ఈకార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి అధిక సంఖ్యలో దళిత నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు.



# హిందూపూర్ రోడ్డు నుండి ఎల్లోటి రోడ్డు నిర్మాణానికి రూ.1.77 కోట్లు మంజూరు

**మడకశిర మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు ..**

**రొళ్ల, డిసెంబర్ 10 :**
కల్లుమర్రి పంచాయతీ ఎల్లోటి గ్రామానికి వెళ్లే రోడ్డు సుమారు 8 సంవత్సరాల నుంచి తీవ్ర ఇబ్బంది పడుతున్న సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి ఎల్లోటి గ్రామం రోడ్డుకు 1.77 కోట్లు నిధులు మంజూరు చేయించారని మడకశిర మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు తెలిపారు. మడకశిర -హిందూపూర్ రోడ్డు నుండి ఎల్లోటి గ్రామ నికి 1.77 కోట్లు రోడ్డు మంజూరు చేయడం జరిగిందని మడకశిర శాసనసభ్యులు ఎం స్ రాజు మాజీ శాసన మండల సభ్యులు గుండుమల తిప్పేస్వామి కి కల్లుమర్రి పంచాయతీ ఎల్లోటి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఎస్టీ బాలుర ఆశ్రమస్కూల్‌కు మహర్దశ

**మారనున్న రూపురేఖలు..**
**పాత ఎస్టీ హాస్టల్ భవనం కూల్చివేత..**
**ఎస్టీ ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు మంజూరు..**


ఎస్టి హాస్టల్ గదులను తొలగిస్తున్న దృశ్యం.

**నల్లమాడ, డిసెంబర్ 10 :**
ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఏకైక పాఠశాలగా ఉన్న ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాలకు మహర్దశ పట్టింది. ప్రస్తుతం ఉన్న పాఠశాల రూపురేఖలు మారనున్నాయి. గతంలో పాఠశాలకు ఆనుకుని ఉన్న ఎస్టీ బాలుర వసతి గృహం పూర్తిగా మూసివేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఎస్టీ హాస్టల్లో ఉండే విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గిపోవడంతో గత కొన్నేళ్ల క్రితం అవసతిగృహాన్ని మూసేశారు. అక్కడున్న గదులన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. ఆ హాస్టల్ వెనుక వైపు ఉన్న ఎస్టీ ఆశ్రమ పాఠశాల, మూతబడిన ఎస్టీ హాస్టల్ రెండు ట్రైబల్ వెల్ఫేర్ పరిధిలో ఉండడంతో మూతబడిన ఎస్టి హాస్టల్స్ స్థలమంతా బాలుర ఆశ్రమ స్కూల్ కి అప్పజెప్పారు. అదేవిధంగా ఎస్టీ ఆశ్రమ పాఠశాల అభివృద్ధి కోసం ధర్తీ ఆబా స్కీం కింద కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ 5 కోట్ల 70 లక్షల 88 వేలు మంజూరయ్యాయి. ఆ మొత్తంతో విద్యార్థులకు తరగతి గదులు, హాస్టల్ గదులు, పాఠశాలలో విధులు నిర్వహించే సిబ్బంది కోసం ఆరు స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణం చేయనున్నారు. ఈ నేపథ్యంలో పాత ఎస్టి హాస్టల్ గదులను తొలగించే కార్యక్రమం ప్రారంభించారు. వైసిపి హయాంలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేసి, వాటికి సంబంధించిన తరగతి గదులు నిర్మాణం పూర్తయ్యలోపు మూత పడిన ఎస్టీ వసతి గృహంలో తరగతులు నిర్వహించాలని అప్పట్లో ప్రయత్నించారు. అయితే పాలిటెక్నిక్ కళాశాల కార్యరూపం దాల్చలేదు. మూతబడిన వసతి గృహాన్ని పట్టించుకునే వారు లేక పూర్తి శిథిలావస్థకు చేరుకుంది. అదేవిధంగా కొంతమంది ఆకతాయిల సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు కొలువుగా మారింది. బాలుర ఆశ్రమ పాఠశాలకు అప్పగించి నూతన భవన నిర్మాణానికి నాంది పలకడంతో ఆ పరిసరాల్లో ఆకతాయిల చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట పడిందని చెప్పుకోవచ్చు. మరీ ముఖ్యంగా జూనియర్ కళాశాల, కేజీబీవీ పాఠశాల, ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాలలన్నీ ఒకే ప్రాంతంలో ఉన్నాయి. నూతన గదుల నిర్మాణంతో ఆకతాయిలు అక్కడికి రాకుండా విద్యార్థులు కూడా సురక్షితంగా తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించే అవకాశం ఉంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నుంచి ఆశ్రమ పాఠశాల నూతన తరగతి గదుల భవనాల నిర్మాణానికి మంజూరైన నిధులతో ఒక ఏడాదిలోపు నిర్మాణాలను పూర్తి చేస్తామని సంబంధిత గుత్తేదారులు తెలిపారు.


ఎస్టీ హాస్టల్ గదులను నేలమట్టం చేసిన దృశ్యం

## నూతన భవనాలతో మరింత సౌకర్యం

**– ఎన్. సతీష్, ప్రధానోపాధ్యాయులు, ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాల**



ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాల నూతన భవనాల నిర్మాణానికి ధర్తీ ఆబా జన భాగదారి ఉత్కర్ష అభియాన్ స్కీం ద్వారా నిధులు మంజూరు కావడం చాలా సంతోషంగా ఉంది. నూతన భవనాల నిర్మాణంతో పేద పిల్లల విద్యార్థుల సంఖ్య మరింత పెరిగి మంచి విద్య బోధన జరిగే అవకాశం ఉంది. అదేవిధంగా సిబ్బంది క్వార్టర్స్ కూడా నిర్మిస్తున్నడంతో విద్యార్థులపై మరింత పర్యవేక్షణ పెరుగుతుంది. నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులందరికీ మా విద్యార్థుల తరపున కృతజ్ఞతలు.

# టిడిపి నాయకుడి తనయుడు శివకుమార్ మృతి

**నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**

**అగళి, డిసెంబర్ 10 :**
మండల పరిధిలోని దాసే గౌడనపల్లి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మల్లేశప్ప తనయుడు శివకుమార్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దాసే గౌడనపల్లి గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివకుమార్ మృతి పార్టీకి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం మృతుడి కుటుంబాన్ని ఓదార్చి పార్టీ అండగా ఉంటుంది అని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గుండుమల తిప్పేస్వామి తో పాటు జడ్పిటిసి ఉమేష్ ఎంపీపీ రేణుక కామరాజ్ సింగల్ విండో అధ్యక్షులుకుమారస్వామి మండలంలోని పలువురు టిడిపి శ్రేణులు శివ కుమార్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.


శివకుమార్‌కు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మండల నాయకులు

# పంట వ్యర్థాలు వినియోగంపై అవగాహన కార్యక్రమం

**అగళి, డిసెంబర్ 10 :**
పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఇనగలూరు తొననసనపల్లి గ్రామాలలో పంట వ్యర్థాలను పొలంలో కలియదున్నడం వల్ల కలిగే లాభాలు అదే విధంగా కాల్చడం ద్వారా కలిగే నష్టాల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. పంట వ్యర్థాలు భూమికి సహజ పోషకాలు అని వాటిని కాల్చితే నష్టం. భూమి లో కలియ దున్నితే లాభం అని తెలుపుతూపంట అవశేషాలు కాల్చడం వల్ల ద్వారానేలలో కార్బన్ శాతం తగ్గిపోతుంది. పంట అవశేషాలను కాల్చడం ద్వారా వచ్చే ధూళి, పొగ వల్ల శ్వాస సమస్యలు ఏర్పడతాయి.నేల ఉపరితలం నుంచి1 సెం.మీ లోపలి వరకు ఉష్ణోగ్రత 8 డిగ్రీలు పెరిగి నేలలో పంటకు మేలు చేసే బ్యాక్టీరియా,ఫంగస్ నాశనమవుతాయన్నారు.
కాల్చివేత వల్ల వెలువడే కార్బన్ డై ఆక్సైడ్, మిథేన్, నైట్రస్ ఆక్సైడ్ వల్ల వాతావరణం లో వేడి అధికమవుతుందన్నారు. ఒక టన్ను పంట వ్యర్థాలు కాల్చడం వల్ల నేల ఉపరితలంలో 5.5 కిలోల నత్రజని,2 కిలోల భాస్వరం, 2.5 కిలోల పొటాష్, 1 కిలో సేంద్రియ కర్బనం నష్టపోతాం అని అలాగేపంట అవశేషాల ను పశువులకు మేతగా, బెడ్డింగ్ పదార్థంగా వాడుకోవచ్చు.కంపోస్ట్ తయారీలో మూల పదార్థంగా,బయోగ్యాస్ గా, ఇథనాల్ తయారీలో, పుట్టగొడుగుల పెంపకంలో, బయోచార్ తయారీలో, పార్టికల్ బోర్డులుగాను ఉపయోగపడతాయన్నారు. నేలలో తేమను పరిరక్షించే మల్చింగ్ గా ఉపయోగించవచ్చున్నారు. పంట అవశేషాలలో నత్రజని, భాస్వరం, పొటాషియం, సూక్ష్మపోషకాలు ఉంటాయి.ఈ అవశేషాలను సూక్ష్మజీవుల కన్సార్షియంగా ఉపయోగించి ఎరువుగా వాడితే భూభౌతిక స్థితి మారుతుందన్నారు.పర్యావరణాన్ని పరిరక్షిస్తూ,నేల సారాన్ని కాపాడాలంటే రైతులు విధిగా పంట వ్యర్థాలను భూమిలోకలియదున్నాలి అని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.ఈకార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో నాగరాజు

# రైతన్నలకు శాస్త్రీయ పద్ధతులలో మార్గదర్శనం

**సంజీవపురం, మాల్యవంతంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం..**
**ధర్మవరం వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మా నాయక్ ..**

**బత్తలపల్లి, డిసెంబర్ 10:**
రైతుల తమ పంటలను కాపాడుతూ అధిక దిగుబడులు సాధించే దిశగా వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత చైతన్య కార్యక్రమాలు చేపట్టారు. మండలంలోని సంజీవపురం, మాల్యవంతం గ్రామాలలో వేరువేరుగా మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి నేతృత్వంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మవరం వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మా నాయక్ హాజరయ్యారు.


పొలం పిలుస్తోంది కార్యక్రమంలో కంది పంటను పరిశీలిస్తున్న అధికారులు


రైతు సేవా కేంద్రంలో మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి

ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, సాగు చేసిన కంది, ఆముదం పంటలలో కనిపిస్తున్న తెగుళ్లను పరిశీలించారు.కంది పంటను మారూకా మచ్చల పురుగు ఆశించిందని దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజోఏట్ 0.3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.ఆముదం పంటను పరిశీలించి సెమీ లూపర్,షూట్ అండ్ క్యాప్సూల్ బోరర్ ఆశించిందని వీటి నివారణకు క్లోరోపైరీఫాస్ లేదా క్వినాల్ ఫాస్ 2 మిల్లీలీటర్లు,5 మిల్లి లీటర్లు వేప నూనె ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు సూచనల మేరకు పంటలకు వ్యాపించిన తెగుళ్ల నివారణకు రసాయనిక మందులు పిచికారి చేసి పంటలను సంరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, విస్తరణ అధికారి శ్రీనివాసులు, రైతుసేవా కేంద్రం సిబ్బంది చరిత్, గీతాంజలి,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.


కరపత్రాలు అందజేస్తున్న మండల బిజెపి నేతలు

# వాజ్‌పేయి విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

**బిజెపి నేతల విస్తృత ప్రచారం ..**

**బత్తలపల్లి, డిసెంబర్ 10:**
ధర్మవరంలో జరగనున్న భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరై, విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం బిజెపి నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. మండలంలోని మండలంలోని బిజెపి సీనియర్ నాయకులు ఆకులేటి వీరనారప్ప, ధర్మవరం అసెంబ్లీ మాజీ కన్వీనర్ కావేటి మల్లికార్జున, వడ్డే పల్లపు తిరుపతయ్య, ముసుగు రామచంద్ర,పాల్యం వస్కేరప్ప తదితరులు కూడలిలో పలువురిని కలిసి ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు గురువారం ధర్మవరం పట్టణంలో కాలేజ్ గ్రౌండ్ వద్ద భారతరత్న,మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహ ప్రతిష్ఠతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్,కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్రంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర బీజేపీ విభాగాల ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. అనంతరం మాజీ ఎంపీపీ జక్కంపూడి సత్యనారాయణ, పలువురు దుకాణదారులను, నర్సరీ నిర్వాహకులను కలసి ఆహ్వాన పత్రాలను అందజేశారు. అనంతరం ఎస్సై సోమశేఖర్ని కలసి ధర్మవరంలో జరిగే విగ్రహావిష్కరణ కు భారీ జన సమీకరణ చేస్తుండడంతో వాహన రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ట్రాఫిక్ లో పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాల్యం తేజ తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఈనాటి తెలుగోడు వార్తకు స్పందన..**

# మిగులు స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

**లేఅవుట్ తహసీల్దార్ స్వర్ణలత తనిఖీ..**

**బత్తలపల్లి, డిసెంబర్ 10 :**
బత్తలపల్లిలో గత ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇంటి స్థలాలకు సంబంధించిన మిగులు భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు ఎదుర్కొనవలసి వస్తుందని బత్తలపల్లి తహసిల్దార్ స్వర్ణలత హెచ్చరించారు. మంగళవారం ఈనాటి తెలుగోడులో జగనన్న లేఅవుట్ లో అక్రమ నిర్మాణాలు కథనం వెలువడడంతో స్పందించిన ఆమె బుధవారం తాడిపత్రి రోడ్డులోని జగనన్న లే అవుట్లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో ఆక్రమంగా నిర్మాణాలు చేపట్టడానికి సిద్ధం చేసిన ప్లాట్లును పరిశీలించారు. ఈ మిగులు స్థలాల్లో ఎవ్వరూ నిర్మాణాలు చేపట్టడానికి వీలులేదన్నారు. ఇక్కడ నిర్మాణాలు చేపట్టడానికి ఎవరైనా వస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి ఫిర్యాదు చేసినా ఆక్రమ నిర్మాణాలు చేపట్టేవారిపైన కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. పలువురు కాలనీవాసులు ఆక్రమ నిర్మాణాలపైన తహసీల్దార్ మొర పెట్టుకున్నారు. తహసీల్దార్ వెంట విఆర్ఓ రాణాప్రతాప్ తదితరులు ఉన్నారు.


జగనన్న లేఅవుట్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ స్వర్ణలత, విఆర్ఓ రాణాప్రతాప్

# టిడిపి సభ్యత్వంతో గంగులప్ప కుటుంబానికి రూ.5 లక్షల సాయం

**సభ్యత్వం అంటే భరోసా.. చెక్కు అందజేత..**
**ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్.**

**ముదిగుబ్బ, డిసెంబర్ 10:**
మలకవేముల క్రాస్‌కి చెందిన బండి గంగులప్ప ప్రమాదంలో మరణించిన ఘటన గ్రామాన్ని విషాదంలో ముంచెత్తింది. కుటుంబానికి పెద్ద ఆదారంగా నిలిచిన గంగులప్పను కోల్పోవడంతో బండి కుటుంబంలో శోకం నెలకొంది. ఈ నేపథ్యంలో గంగులప్ప తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో, పార్టీ తరపున 'సభ్యత్వ ఆర్థిక భరోసా పథకం' కింద రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. బుధవారం ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ స్వయంగా గంగులప్ప భార్య బండి రాములమ్మకు ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ... "తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కేవలం ఒక నమోదు మాత్రమే కాదు%ౌ% అదొక భరోసా... కుటుంబానికి ఏకైక అండగా ఉన్న వ్యక్తి అనివార్య కారణాలతో మరణిస్తే, సభ్యత్వం ద్వారా పార్టీ కుటుంబానికి రక్షణగా నిలుస్తుంది. ప్రతిచోటా పార్టీ సేవలను ప్రజలు విశ్వసిస్తున్నారు." అని అన్నారు. దురదృష్టవశాత్తు ఇలాంటివి జరగకుండా ఉండాలని కోరుకుంటూనే, జరిగితే కుటుంబాలు ఆర్థికంగా చలించకుండా ఉండేందుకు పార్టీ చేస్తున్న కృషిని వివరించారు.
చెక్కు అందుకున్న బండి రాములమ్మ కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కష్టసమయంలో నా కుటుంబానికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు, పరిటాల శ్రీరామ్ కి జీవితాంతం రుణపడి ఉంటాను." అని కన్నీటి కలవరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ మండల టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ తుమ్మల మనోహర్, నరసింహా యాదవ్, మొలకవేమల గ్రామ కమిటీ అధ్యక్షులు బండి మల్లికార్జునతో పాటు పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం స్థానికులకు కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, గంగులప్ప మృతికి గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తూనే, కుటుంబాన్ని ధైర్యపరిచారు.


బాధితురాలికి చెక్కు అందిస్తున్న ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్



పారిశుద్ధ్య కార్మికుల దీక్షలకు సంఘీభావం తెలిపిన
మ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీ కదిరి కోట సాలెం

## పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 10:**
ఎమ్మిగనూరు పట్టణంలో 2020, 2021, 2022, 2023 సంవత్సరాలలో పారిశుద్ధ్యం పనులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంగా మరణించిన 13 మంది ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డికి పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలు, ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీ కదిరి కోట సాలెం ధన్యవాదాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కదిరి కోట సాలెం మాట్లాడుతూ ప్రజాసేవలో ముఖ్యమైన పాత్ర పోషిస్తూ, ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన పారిశుద్ధ్య సిబ్బంది కుటుంబాలపై ప్రభుత్వం చూపిన దయ, సానుభూతి, సేవాభావం వారికి ఒక కొత్త జీవితం, కొత్త ఆశని అందించిందన్నారు. ఈ 13 కుటుంబాల ఆనందంలో భాగస్వామ్యుడిగా, వారి భవిష్యత్తుకు భద్రత కల్పించే ఈ నిర్ణయం పట్ల హృదయపూర్వకంగా అభినందిస్తున్నామన్నారు.

## డిఈఎఫ్ సంస్థకు హెచ్‌పి గ్యాస్ కిట్ అందజేత

**ఎమ్మిగనూరు , డిసెంబర్ 10:**
ఎమ్మిగనూరు పట్టణంలోని హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ ఆఫీసులో రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) సంస్థకు హెచ్‌పి గ్యాస్ కిట్టును ఏజెన్సీ నిర్వాహకులు కె. రాఘవేంద్ర రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేయడం దైవ సేవతో సమానం అని అన్నారు. ఆఫీసు ద్వారా సంస్థకు గ్యాస్ కిట్ అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బిసి. నాగరాజు మాట్లాడుతూ దివ్యాంగుల అవసరాలకు గుర్తించి సంస్థకు గ్యాస్ కిట్ అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ జిల్లా విభాగం ఇస్మాయిల్, రంజాన్, నర్సింహులు, రాజశేఖర్ గౌడ్, ఉసేని, కేశన్న తదితరులు పాల్గొన్నారు.




ఏజెన్సీ నిర్వాహకులు కె. రాఘవేంద్ర రెడ్డిని సన్మానిస్తున్న దివ్యాంగులు




డిఈఎఫ్ సంస్థకు హెచ్‌పి గ్యాస్ కిట్ అందిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు కె. రాఘవేంద్ర రెడ్డి

## అభివృద్ధి కోసం ఆదోనిని జిల్లాగా మార్చాలి

**మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ జైన్ ..**

**ఆదోని డిసెంబర్ 10:**
అభివృద్ధి కోసం ఆదోనిని తప్పనిసరిగా జిల్లాగా మార్చాలని మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ జైన్ అన్నారు. "ఇంతకు ముందు మద్రాస్ రాజధానిగా ఉన్నా, తర్వాత కర్నూలు, హైదరాబాద్, ప్రస్తుతం అమరావతి రాజధానిగా ఉన్నా ఆదోని మాత్రం ఇంకా వెనకబడిన ప్రాంతంగానే ఉందన్నారు. రాజకీయ పార్టీలన్నీ ఈ ఉద్యమానికి మద్దతు ఇస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని, త్వరితగతిన ఆదోనిని జిల్లాగా ప్రకటించాలన్నారు. ప్రజలు మంచి విజయం ఇచ్చినందుకు వారి అభిప్రాయాన్ని గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. జిల్లా ప్రకటించడంలో ఆలస్యం జరిగితే, ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని, ఐదు నియోజకవర్గాలకు విస్తరిస్తామన్నారు. ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గుర్తించి త్వరలోనే జిల్లా ప్రకటించాలని కోరుతున్నామని అన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్

## రాయితీ వేరుశనగ విత్తనాలు సద్వినియోగం చేసుకోండి

**ఏవో సుచరిత..**

**పెద్దకడబూరు, డిసెంబర్ 10 :**
రబీ – 2025 సీజనుకు సంబంధించి 40 శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను రైతులకు అందజేయడం జరుగుతుందని పెద్దకడబూరు మండల వ్యవసాయ అధికారిణి సుచరిత బుధవారం స్పష్టం చేశారు. ఒక క్వింటా కే – 6 వేరుశనగ విత్తనాలు పూర్తి ధర రూ. 9200 కాగా, ఇందులో రూ. 3680 సబ్సిడీ మినహాయించి ఒక క్వింటాకు రూ. 5520 చెల్లించవలసి ఉంటుందన్నారు. వేరుశనగ విత్తనాలు డిసెంబర్ రెండవ వారంలోగా విత్తుకున్నట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చునని వెల్లడించారు. రాయితీ వేరుశనగ విత్తనాలను పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతులు ఆయా గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.



మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారిణి సుచరిత








ధర్నా చేస్తున్న దృశ్యం . తెల్లవారుజామున ఆర్టీసీ డిపో గేటు వద్ద చేసిన ఆందోళన చేస్తున్న దృశ్యం

# ఆదోని జిల్లా కోసం స్వచ్ఛందంగా బంద్

## తరలివచ్చిన నేతలు ప్రజలు ..

**ఆదోని, డిసెంబర్ 10:**
ఆదోని జిల్లా ఏర్పాటుచేయాలని కోరుతూ జేఏసీ ఇచ్చిన ఆదోని బంద్ విజయవంతం అయింది. జేఏసీ ఆధ్వర్యంలో ఇచ్చిన ఈ పిలుపులో అన్ని పార్టీల నాయకులు ప్రజలు, యువకులు, విద్యార్థులు ఎవరికి వారే మోటార్ సైకిల్ పైన వాహనాలలో తిరుగుతూ బంధు నిర్వహించడం జరిగింది. తెల్లవారుజామున ఐదున్నర గంటలకు జేఏసీ నాయకులు ఆదోని ఆర్టీసీ బస్సు డిపో వద్దకు వచ్చి బస్సు లు బయటకు రాకుండా డిపో వద్ద పెద్ద ఎత్తున గేటు వద్ద బైఠాయించడం జరిగింది. పోలీసులు వచ్చి జేఏసీ నాయకులను అడ్డుకొని పంపిన తర్వాత మరో బ్యాచ్ మరో బ్యాచ్ వచ్చి బస్సులు రాకుండా కృషి చేయడం జరిగింది. ఎవరికి వారే వ్యాపార వాణిజ్య సంస్థలు, సినిమాలో, టీ దుకాణాలు మొత్తం పూర్తిగా బంధు కావడం జరిగింది. ఒకవైపు నిరాహార దీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు జేఏసీ నాయకులు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, దేవిశెట్టి ప్రకాష్, నగర డోన అశోకానంద రెడ్డి, రఘురామయ్య, రామకృష్ణ గౌడ్, ఆదినారాయణ రెడ్డి, ఇంకా చాలామంది పట్టణం అంతా తిరుగుతూ దీక్ష వద్దకు చేరుకున్న అక్కడ భారీ సభ నిర్వహించారు. తాము జిల్లా చేసేంతవరకు ఉద్యమి స్తూనే ఉంటామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివేదికలు తెప్పించుకోవడం కాదని ముందు ఆదోని జిల్లా చేయాలని కోరారు. మహిళా నాయకురాలు, విద్యార్థి సంఘం నాయకులు, బీసీ సంఘం నాయకులు, కుల సంఘాల నాయకులు, స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు. ఆదోని పట్టణంలో ఉన్న ప్రైవేటు , ప్రభుత్వ పాఠశాలలో, డిగ్రీ కాలేజీ లు పూర్తిగా మూతపడి విద్యార్థులు బందులో పాల్గొన్నారు. ఆటో కార్మికులు కూడా ఉద్యమానికి పెద్ద ఎత్తున చేయూత ఇవ్వడం జరిగింది. ముఖ్యమైనటువంటి ఇలాంటి రాజకీయ పార్టీలు లేకుండా జేఏసీ ఆధ్వర్యంలోనే అందరు కూడా ఆదోని బంధువులు నిర్వహించడం జరిగింది. ఆర్టీసీ డిపో వద్ద మాత్రం బస్సులు వెళ్లకుండా నిరోధించినప్పుడు పోలీసులకు జేఏసీ కార్యకర్తలకు నాయకులకు తోపులాట వాగ్వివాదం జరిగింది, నాయకులను అరెస్టు చేసే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు.







టైర్లు కాల్చి నిరసన తెలియజేస్తున్న దృశ్యం

## ఆదోని జిల్లా ఉద్యమం ఉధృతం

ఆదోనిని ప్రత్యేక జిల్లా గా ప్రకటించాలని జరుగుతున్న ఉద్యమం బుధవారం ఉదృత రూపం దాల్చింది. ఆదోని జిల్లా సాధన కోసం చేపట్టిన బందు నేపథ్యంలో రోడ్లపై బైఠాయించి ఉద్యమాలు చేస్తున్న ఉద్యమకారులను దివ్యాంగుల సాధికారత ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్ పి బ్ల్యుఓ రాష్ట్ర అధ్యక్షురాలు సుజనానమ బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్ నాగేంద్రయ్య అడ్వకేట్ పోలీసులు అక్రమంగా అరెస్టులు చేసే 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఉంచారు . ఈ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ఆదోని జిల్లాను సాధించుకోవడమే ఏకైక లక్ష్యమని దానికోసం ఎంతవరకైనా పోరాడుతామని వారు అన్నారు.









దీక్ష శిబిరానికి మద్దతు తెలుపుతున్న దృశ్యం .

## జిల్లా ఏర్పాటయ్యేంతవరకు పోరాటం

**జేఏసీ నాయకులు..**

**ఆదోని డిసెంబర్ 10:**
ఆదోని జిల్లా చేసేంతవరకు పోరాటం ఆగదని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. బుధవారం జేఏసీ నాయకులు ఇచ్చిన ఆదోని బందు స్వచ్ఛందంగా ప్రజలు బంద్ చేశారు. దుకాణాలు, హోటల్లో, వాణిజ్య వ్యాపార సంస్థలు పూర్తిగా మూతపడ్డాయి . . తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలు పూర్తిగా మద్దతు పలికి బంద్‌లో పాల్గొన్నారు. జేఏసీ నాయకులు తెల్లవారుజామున ఐదున్నర గంటలకే ఆర్టీసీ డిపో గేటు వద్ద బస్సులు రాకుండా నిరోధించారు. ఈ సందర్భంగా పోలీసులు, జేఏసీ నాయకులకు తోపులాట జరిగింది. అన్ని పార్టీలు వారి వారి జండాలతో ఎవరికి వారే రాస్తారోకోలు చేశారు. బస్సులు నడపడానికి పోలీసులు చాలా శ్రమించాల్సి వచ్చింది. ఒక బ్యాచ్ పోయిన తర్వాత మరో బ్యాచ్ వచ్చి ఆర్టీసీ డిపో వద్ద బస్సులు రాకుండా చేయడంతో కొంతమంది చేసిన అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఒకవైపు బందు చేస్తూనే మరోవైపు దీక్ష శిబిరం వద్ద పెద్ద ఎత్తున ప్రజలు ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. జేఏసీ నాయకులు ప్రకాష్ జైన్, నగర డోనా అశోకానంద రెడ్డి, దేవిశెట్టి ప్రకాష్, సుజ్ఞానమ్మ, మల్లికార్జున, ఎంకప్ప, వీరేష్, వేరువేరుగానే ఆందోళనలో చేయడం జరిగింది. చివరికి ఆటో డ్రైవర్లు కూడా చాలామంది ఆందోళనలో పాల్గొన్నారు. సినిమా థియేటర్లు పూర్తిగా మూతపడ్డాయి, రోడ్లన్నీ కూడా నిర్మాణస్యంగా మారిపోయాయి, ఎటు చూసినా ఆదోని బంద్ చేయండి అంటూ యువకులు మోటార్ సైకిళ్లపై వెళ్తూ తెరిచి ఉంచిన దుకాణాలను కూడా ముగించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలు స్వచ్ఛందంగా మూసివేశారు. విద్యార్థులు ఊరేగింపుగా వచ్చే బందులో పాల్గొన్నారు. ప్రజల నుంచి అన్యుయమైన స్పందన బంధుకు లభించింది.



రాస్తారోకో చేస్తున్న బిజెపి కార్యకర్తలు



ఆదోనిలో దుకాణాలు మూతపడ్డ దృశ్యం

## గొర్రెల కాపరులకు పింఛన్ పథకం అమలు చేయాలి

**మాజీ డైరెక్టర్ కేపీ యల్లప్ప..**

**పెద్దకడబూరు, డిసెంబర్ 10 :**
గ్రామీణ ప్రాంతాల్లో 50 ఏళ్లు పైబడిన గొర్రెలకాపరులకు పింఛన్ పథకం అమలు చేయాలని గొర్రెల ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ కేపీ యల్లప్ప డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలు నగరంలో జరిగిన గొర్రెల పెంపకం జిల్లా సహకార సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో 50 ఏళ్లు పైబడిన గొర్రెలకాపరులకు పింఛన్లు ఇవ్వాలని జిల్లా ఛైర్మన్ శ్రీనివాసులుకు గొర్రెల ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ కేపీ యల్లప్ప వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో గొర్రెలకాపరులు గొర్రెల పెంపకంతోనే కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. అయితే అందులో వచ్చే అరకొర ఆదాయంతోనే కాలాన్ని నెట్టుకొస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం గొర్రెలకాపరుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పింఛన్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గొర్రెలకాపరుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెలకాపలు బీరప్ప, నరసింహులు, వీరనాగప్ప, గిరి, ఉరుకుంద, మల్లేష్, నాగన్న, ముదగప్ప, వీరేష్, ముక్కన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గొర్రెల ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ కేపీ యల్లప్ప



జిల్లా ఛైర్మన్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## నేడు గ్రామ సచివాలయాల భవన నిర్మాణానికి భూమిపూజ

**టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున**

**పెద్దకడబూరు, డిసెంబర్ 10 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని బాపులదొడ్డి, గంగులపాడు గ్రామాలలో గురువారం గ్రామ సచివాలయాల భవన నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించనున్నట్లు టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గవిగట్టు ఈరన్న హాజరవుతారన్నారు. వీరి చేతుల మీదుగా గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి భూమిపూజ జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే బాపులదొడ్డి గ్రామంలో టీడీపీ నాయకులు నర్సిరెడ్డి, గంగులపాడు గ్రామంలో ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. కావున టీడీపీ మండల కమిటీ సభ్యులు, బూత్, యూనిట్ ఇన్ చార్జీలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.





గాయపడిన బాలుడు తలారి పుతిన్

## సాంబర్లో పడి బాలుడికి గాయాలు

**కోసిగి, డిసెంబర్ 10 :**
కోసిగి మండలం దుద్ది గ్రామంలో స్కూల్ దగ్గర విద్యార్థులకు చేసిన సాంబర్లో ప్రమాదవశాత్తు 5 సంవత్సరాల బాలుడు తలారి పుతిన్ సాంబర్లో పడి తీవ్ర గాయాలు పాలయ్యాడు. బాలుడు తండ్రి తలారి శ్రీనివాసులు పాఠశాల ఉపాధ్యాయులు, మధ్యాహ్నా భోజనం వంట తయారు చేసే వాళ్ళ నిర్లక్ష్యం వల్లనే తన కుమారుడు సాంబర్లో పడి గాయాలు పాలైనాడని ఆయన ఆరోపిస్తూ వారిపై పై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాడు



అట్లూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేస్తున్న డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్

## అట్లూరు పోలీస్ స్టేషన్ తనిఖీ

**డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్..**

**అట్లూరు, డిసెంబర్ 10:**
అట్లూరు పోలీసు స్టేషనన్ను డీఎస్పీ రాజేంద్రప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్ఐ నాగ కీర్తన ని ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో శ్రీ కృష్ణయ్య, ఎస్ఐ నాగ కీర్తన, బదిలీపై వెళ్లిన రామకృష్ణ ,పోలీసు సిబ్బంది కేశవయ్య, శేఖర్ బాబు, నాగేశ్వర్ రెడ్డి, భాస్కర్, చంద్ర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



వైకాపా సీనియర్ నాయకులు గురుమోహన్‌ను పరామర్శిస్తున్న వైఎస్ఆర్సిపి నేతలు

## వైకాపా సీనియర్ నాయకులు గురుమోహన్‌కు పరామర్శ

**వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి..**

**బద్వేల్, డిసెంబర్ 10:**
బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) సింగసాని గురుమోహన్ ఇటీవల అస్వస్థతకు గురై హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ప్రస్తుతం గురు మోహన్ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భ&గా నల్లేరు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ, "గురు మోహన్ అన్న త్వరగా కోలుకుని తమ దైనందిన కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యకలాపాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఎఫ్‌పిఓల ద్వారా సమష్టి వ్యవసాయంతో ఆర్థిక అభివృద్ధి

**కలెక్టర్ శ్యాంప్రసాద్..**

**తనకల్లు, డిసెంబర్ 10:**
రైతులు సముష్టి వ్యవసాయం చేసి ఆర్థిక అభివృద్ధి చెందాలంటే ఎఫ్‌పిఓలతోనే సాధ్యవని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. కదిరి పట్టణ శివారు ప్రాంతంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆతియా ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, ఆర్‌డిఓ శర్మ, ఏడిఏ సనావుల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం దేశమంతట పదివేల ఎఫ్పిఓ లను ఏర్పాటు చేసిందన్నారు అందులో భాగంగా సత్యసాయి జిల్లాలోని ఆతియా ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఒకటి అన్నారు. ఈ కంపెనీకి చైర్పర్సన్‌గా కలెక్టర్‌తో పాటు సీఈఓగా ఆ సంస్థ వ్యవస్థాపకులు వెంకటేష్ ఉంటారన్నారు సంస్థ ద్వారా గ్రామాల్లోని చిన్న సన్నకారు రైతులకు రైతుకు కావలసిన వివిధ రకాల విత్తనాలు ఎరువులు రోటవేటర్ పురుగుల మందు, పంపుసెట్లు, ట్రాక్టర్లు, వివిధ రకాల పరికరాలను సబ్సిడీ సబ్సిడీతో అందిస్తున్నారన్నారు రైతులు ప్రభుత్వం అందించే పథకాల వైపు చూడకుండా స్వయంగా ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గుచూపి పంటలు పండించాలన్నారు ఈ పంటల ద్వారా ఇతర దేశాలకు ,రాష్ట్రాలకు ఇతర పట్టణాలకు విక్రయించి క్రయవిక్రయాలు మంచి లాభసాటి ధరకు జరపాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు ఎక్కువగా అనారోగ్యాలకు గురవుతున్నారని రాగి, సజ్జ, మొక్కజొన్న, సబ్జా, దంపుడు బియ్యం, జొన్న, సామలు, కొర్రలు, ఉలవలు లాంటి ప్రధానమైన పంటలను పండించి ఎటువంటి వాడకుండా పంటలు పండించి నాణ్యమైన దిగుబడితో మంచి ధరను పొందవచ్చు అన్నారు. వాటి ద్వారా ప్రజల్లో మరింత ఆరోగ్యం పెంపొందుతుందని వారన్నారు ఎఫ్‌పిఓల ద్వారా గ్రామాల్లో రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసి ఎఫ్పిఓ లో రైతు వాటా ధనాన్ని చెల్లించిన రైతులకు సబ్సిడీతో రైతుకు కావలసిన పరికరాలను అందజేస్తుందన్నారు. అనంతరం ఆతియా ఫార్మల్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌లో పనిచేస్తున్న సిబ్బందికి బంగారు పతకాలు అందించారు.

# హైరిస్క్ గర్భిణీలను గుర్తించండి

**డాక్టర్ సురేష్ బాబు , డాక్టర్ హేమలత ..**

**దువ్వూరు, డిసెంబర్ 10:**
దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ రక్తహీనత లేకుండా, మంచి బలమైన ఆహారం తీసుకొని సురక్షక కాన్పు కావాలని అదేవిధంగా స్త్రీ వ్యాధి నిపుణులు మరియు వైద్యాధికారులు దగ్గర గర్భవతి సమయంలో సలహాలు సూచనలు తీసుకుని ఆసుపత్రుల నందు జరుగు రక్త పరీక్షలు, హైపర్ టెన్షన్ డయాబెటిస్ మొదలగు పరీక్షలు అన్నీ కూడా ఉచితముగా గవర్నమెంట్ హాస్పిటల్ నందు అందించబడునని అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో కాన్పు జరిగినట్లయితే,ఉచిత వైద్యము ఉచిత రక్త పరీక్షలు, ఉచిత రవాణా కొరకు 108, మరియు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద ప్రతి మొదటి కాన్పుకు రెండు విడతలగా 5000 రూపాయలు, ప్రభుత్వాసుపత్రుల్లో కాన్పులైతే పట్టణము 600 అదే గ్రామీణ ప్రాంతంలో అయితే 1000 రూపాయలు మరియు ప్రైవేట్ హాస్పిటల్లో మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు కాన్పు అయిన వారికి ఆరోగ్యఆసరా కింద ఐదు వేల రూపాయలు అందించబడినని తెలిపారు. అదే విధంగా ప్రతి గర్భిణీ స్త్రీ ప్రతి నెల 9వ తారీకు జరుగు ప్రధానమంత్రి మాతృత్వం అభియాన్ కార్యక్రమంలో



గర్భిణీ కు చికిత్స చేస్తున్న వైద్యాధికారిణి డాక్టర్ హేమలత

పాల్గొని డాక్టర్లు ఇచ్చినటువంటి సలహాలు సూచన పాటించి మంచి పోషక ఆహారాన్ని తీసుకొని రక్తహీనత లేకుండా చూసుకోవాలని అదేవిధంగా అంగన్వాడి సెంటర్ నందు ఇచ్చినటువంటి పోషకాహారం కూడా ఉపయోగించుకొని రక్తహీనత లేకుండా ఏఎన్ఎం వరకు ఇచ్చు రక్తహీనత మాత్రలు గర్భవతిలు క్యాల్షియం మాత్రలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాంతకుమారి, విజయకుమారి, విలేజి హెల్త్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గోన్నారు .

# గంగమ్మ తల్లి ఆలయంలో చండీయాగం

**అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి..**

**బద్వేల్, డిసెంబర్ 10:**
బద్వేల్ మండలంరాజుపాలెం గ్రామంలోని శ్రీ గంగమ్మ తల్లి దేవాలయంలో శ్రీ గణపతి రుద్ర సహవ సహిత శత చండీయాగ మహోత్సవం పుష్పగిరి సంస్థానదీశులు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యా శంకర భారతీస్వామి వారి ఆశీస్సులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



పుష్పగిరి సంస్థానదీశులు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యా శంకర భారతీస్వామి ఆశీస్సులతో తీసుకుంటున్న నేతలు



శ్రీ గంగమ్మ తల్లి దేవాలయంలో పూజలు చేస్తున్న నేతలు

బిజివేముల లంకా రెడ్డి, బద్వేలు మండల ఉపాధ్యక్షులు బుట్టి నర్సింహారెడ్డి ఆహ్వానం మేరకు బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. హెూమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భముగా పుష్పగిరి సంస్థానాదిశులు శ్రీశ్రీశ్రీ అభినవొద్దండ విద్యా శంకర భారతి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ ం వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అట్లూరు ఎస్సై నాగ కీర్తనకి సన్మానం

**మాజీ మండల అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి..**
**మాజీ ఎన్జీవో సంఘ అధ్యక్షులు సాంబశివారెడ్డి..**

**అట్లూరు, డిసెంబర్ 10:**
అట్లూరులో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నాగ కీర్తనని బుధవారం



అట్లూరు ఎస్సై నాగ కీర్తనని సన్మానిస్తున్న నేతలు

మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిళ్ళ .అమర్నాథ్ రెడ్డి , మాజీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు సాంబశివారెడ్డి స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై నాగ కీర్తన మాట్లాడుతూ అందరం కలిసి పనిచేద్దాం అని అన్నారు. పార్టీలకతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని అమర్నాథ్ రెడ్డి, సాంబశివారెడ్డి నాయకులు ఎస్సై నాగ కీర్తనకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఇక్కడ పని చేస్తూ బదిలీపై కడప టూ టౌన్ వెళ్లిన ఎస్సై రామకృష్ణను దుశ్యాలువాలు వ పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల కొండు రాజగోపాల్ రెడ్డి, బుర్రి రాజ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సై రామకృష్ణను సన్మానిస్తున్న నేతలు

**హిందూ సమాజ ఏకత**

# వికసిత భారత్ సాధనకు అత్యంత అవసరం

**శ్రీ సరస్వతీ విద్యాపీఠం అనంతపురం సమితి గౌరవ అధ్యక్షులు డి. హరిశ్చంద్రరామ ..**

**అనంతపురం, డిసెంబర్ 10:**
హిందూ సమాజ ఏకత వికసిత భారత్ సాధనకు అత్యంత అవసరమని శ్రీ సరస్వతీ విద్యాపీఠం అనంతపురం సమితి గౌరవ అధ్యక్షులు డి. హరిశ్చంద్రరామ అన్నారు. అశోక్ నగర్ అనంతపురంలోని శ్రీకృష్ణనగర్‌లో ఉన్న శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో బుధవారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ సరస్వతీ విద్యాపీఠం అనంతపురం సమితి గౌరవ అధ్యక్షులు డి. హరిశ్చంద్రరామ



మాట్లాడుతున్న నిత్యసురభి చారిటబుల్ ట్రస్టు, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ శ్రీమతి. డాక్టర్ ఎస్. నిర్మలమురళి



మాట్లాడుతున్న శ్రీ సరస్వతీ విద్యాపీఠం అనంతపురం సమితి గౌరవ అధ్యక్షులు డి. హరిశ్చంద్రరామ

మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి ఐక్యతే పునాది అని గుర్తుచేశారు. దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విశదీకరించారు. పంచ పరివర్తన అంశాలను వివరించారు. సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన, స్వదేశీ ఆచరణ, పర్యావరణ పరిరక్షణ అవసరమన్నారు. నిత్యసురభి చారిటబుల్ ట్రస్టు, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ శ్రీమతి. డాక్టర్ ఎస్. నిర్మలమురళి మాట్లాడలుతూ కుటుంబ బలమే దేశ బలమని అన్నారు. రెండూ స్త్రీ శక్తిపైనే ఆధారపడివున్నాయి అని తెలిపారు. సనాతన ధర్మ విలువలను కుటుంబంలో పిల్లలకు చేరవేయడంలో మహిళల పాత్ర అత్యంత కీలకం అని ఆమె స్పష్టం చేశారు. సంఘఛాలక్ ఆర్. హిమాకర్ తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో పాల్గొన్న తల్లులు. నృత్యం చేస్తున్న చిన్నారులు



బయనపల్లెలో షూటింగ్ బాల్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

## జిల్లాస్థాయి షూటింగ్ బాల్ పోటీలు

**కార్యదర్శి ఈర్ల సంజీవ రాయుడు..**

**దువ్వూరు, డిసెంబర్ 10:**
దువ్వూరు మండలం సి, బయనపల్లె జ్ఞానజ్యోతి మార్తోమా హై స్కూల్ నందు జిల్లా క్రీడాకారిణి క్రీడాకారులకు షూటింగ్ బాల్ సీనియర్స్ ఎంపిక పోటీలు డిసెంబర్ 13వ తేది ఉదయం 9 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని కార్యదర్శి సంజీవ రాయుడు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారిణి క్రీడాకారులు తమ యొక్క ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావలెను. ఇక్కడ ప్రతిభ కనబరిచిన అభ్యర్థుల ను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయబడతారు. ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 19వ తారీఖు నుండి 21 వ తారీకు వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ గేమ్‌లో పాల్గొంటారు.



కృష్ణారెడ్డి భార్య శ్రీమతి లక్ష్మీదేవిని పరామర్శిస్తున్న నాయకులు

## బాధిత కుటుంబానికి పరామర్శ

**నియోజకవర్గం అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి..**

**బద్వేల్, డిసెంబర్ 10:**
బద్వేల్ మున్సిపాలిటీ 19వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్మన కృష్ణారెడ్డి భార్య శ్రీమతి లక్ష్మీదేవి ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స చేయించుకున్నారు. ప్రస్తుతం ఆమె ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



దళిత శ్మశానవాటికకు దారి లేక ఇబ్బంది పడుతున్న దృశ్యం

## లక్ష్మంపల్లిలో దళిత శ్మశాన వాటికకు దారి ఎలా..

**యాడికి, డిసెంబర్ 10 :**
యాడికి మండల పరిధిలోని సి లక్ష్మంపల్లి గ్రామంలో దళిత శ్మశాన వాటికకు దారి ఇలాగేనా అని ప్రజలు మండిపడుతున్నారు. మంగళవారం రాయల చెరువు గ్రామం సి లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన బండి శ్రీనివాసులు( 60) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని అంతక్రియలకు బుధవారం లక్ష్మంపల్లి గ్రామంలోని దళిత శ్మశానవాటికకు తరలించారు అయితే శ్మశానవాటికకు వెళ్లే దారి ఇరుకుగా ఉండడంతో ఇబ్బందిపడ్డారు. కేవలం రెండు అడుగుల వెడల్పు దారిలో శవాన్ని ఎలా తీసుకువెళ్లాలని అంటున్నారు. శ్మశాన వాటికకు దారి చూపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బండి శ్రీనివాసులు. శ్మశానవాటిక

## ఆఖిల భారత రెడ్డి సంఘంలో నియామకాలు

**రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా కోటా ప్రసాద్ రెడ్డి ..**
**దువ్వూరు మండలరెడ్డి అధ్యక్షులుగా పోలక వీరారెడ్డి..**

**దువ్వూరు, డిసెంబర్ 10:**
అఖిల భారత రెడ్డి సంఘం వైయస్సార్ జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులుగా కోటా ప్రసాద్ రెడ్డి , ఏబిఆర్ఎస్ దువ్వూరు మండల అధ్యక్షులుగా పోలక వీరారెడ్డి, వివన్ పల్లె మండల అధ్యక్షులుగా పళ్ళు చంద్రారెడ్డిని నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు చాపటి సుదర్శన్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ జిల్లాలో పదవులు నియామకం జరిగినట్లు తెలిపారు. అందులో భాగంగా దువ్వూరు మండలం మనే రామ్ పల్లె గ్రామానికి చెందిన కోట ప్రసాద్ రెడ్డి, ని జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులుగా, దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన పోలక వీరారెడ్డి ని దువ్వూరు మండల అధ్యక్షులుగా,జిల్లా కార్యదర్శిగా, వీరపునాయనిపల్లె మండలానికి చెందిన పళ్ళు చంద్రారెడ్డి వి. యన్. పల్లె మండల అధ్యక్షులుగా ప్రకటించినట్లు తెలిపారు. మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా ముందుకెళ్తామని తెలిపారు.



కోటా ప్రసాదరెడ్డి పోలక వీరారెడ్డి పళ్ళు చంద్రారెడ్డి

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

*యూటీఫ్ నేతల డిమాండ్..*

**రోళ్ల, డిసెంబర్ 10 :**
ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో వెంటనే రివ్యూ పిటిషన్ వేయాలని అదేవిదంగా పార్లమెంటులో ఆర్ టి ఇ యాక్ట్ ను అమెండ్మెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ యూ.టి.ఎఫ్ మడకశిర డివిజన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు వి.ఎన్. మాలింగప్ప, ప్రధాన కార్యదర్శి జోగప్ప, గుడిబండ మండల అధ్యక్షులు మూడ్ల గిరియప్ప ఆధ్వర్యంలో మడకశిర పట్టణము అమరాపురం బస్టాండ్ నుంచి ర్యాలీగా బయలుదేరి మడకశిర తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్యసాయి జిల్లా గౌరవాధ్యక్షులు కే. భూతన్న ,జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప మాట్లాడుతూ 2010 కి ముందు నియామకమైన ఇన్ సర్వీస్ టీచర్ల అందరికీ టెట్ నుంచి బేషరతుగా మినహాయించాలని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా సింగిల్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని జూన్ లో బదిలీ అయినటువంటి ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, మరియు ముఖ్యంగా ప్రభుత్వం చేపడుతున్నటువంటి పదవ తరగతి వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ హాలిడేస్ లను, మరియు పండుగ దినాలను మినహాయించాలని కోరుతు మడకశిర తహసిల్దార్ గారికి గారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఈ నెల 18వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదురుగా ధర్నా చేయడం జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూటీఎఫ్ గౌరవాధ్యక్షుల కే. భూతన్న, జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప, వి.ఎన్. మాలింగప్ప, వై జోగప్ప, టీ మూడ్లగిరియప్ప, ఈ. నరసింహమూర్తి, సీ.పీ. రవీంద్ర, హెచ్ సుదర్శన్, సూర్య ప్రకాష్, కదురన్న, నాగరాజా చారి, శివా నాయక్, రిజ్వానుల్లా, హనుమంతరాయ్, రంగయ్య, ఉగ్ర నరసింహ, అశోక్, లక్ష్మీనారాయణ, జి .ఆర్. రంగనాథ్, దేవరాజ్, మహంతేష్ , నరసింహ రాజు, నంజప్ప ,ఎన్.రామంజప్ప, నాగేష్ ,నవీన్, వెంకట రామానాయక్, సురేష్, రవికుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న యూటీఫ్ నాయకులు



మడకశిర పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న యూటీఫ్ నాయకులు

# శిక్షణ తరగతులకు వెళ్లిన కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు

**రోళ్ల, డిసెంబర్ 10 :**
విజయవాడలో గురు, శుక్రవారల్లో రెండు రోజులపాటు జరిగే కన్వీనర్‌లు, ప్రధాన కార్యదర్శుల శిక్షణ కార్యక్రమానికి మడకశిర,అగళి మండలం నుంచి మండల పార్టీ అధ్యక్షులు తిప్పేస్వామి, మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ మడకశిర మండలం నుంచి కల్లుమర్రి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి మారుతీ రెడ్డి,లు మంగళవారం సాయంత్రమే బయలుదేరి వెళ్లారు. బుధవారం విజయవాడ లోని గన్నవరం విమానాశ్రయంలో మడకశిర శాసనసభ్యులు ఎం ఎస్ రాజుని వారు కలిసారు.


విమానాశ్రయంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజుని కలిసిన కన్వీనర్లు, ప్రధానకార్యదర్శులు

# పట్టాభూముల క్రమబద్ధీకరణ గడువు పొడిగింపు

*తహసీల్దార్ షేక్షావలి..*

**రొళ్ల, డిసెంబర్ 10 :**
మండలంలో 2024 డిసెంబర్ నెలలోపు అంత కంటే పూర్వం సదాబైనమల (అగ్రిమెంట్ తరహాలో తెల్లకాగితంలో) భూములు రాయించుకున్న వాటికి శాశ్వతంగా యజమాని పేరు మీదా పట్టాదారు పసుపుస్తకం మంజూరు చేయడానికి ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చినట్లు తహసీల్దార్ షేక్షవాలి తెలిపారు.. ఏపీ రైట్స్ ఇన్ ల్యాండ్ పట్టాదారు పసుపుస్తకం రూల్స్ 1989లోని రూల్ 22(2), యాక్ట్ 1971లోని సెక్షన్ 5 ప్రకారం నమోదు కాని ( అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్స్) నియమితీకరణ కోసం ఆలాంటి రైతులు ఎవరైన ఉంటే 2027 డిసెంబర్ 31లోపు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అందులో భాగంగానే రత్నగిరి రెవెన్యూ గ్రామం పరిధిలోని భూములను బుధవారం తహసీల్దార్ పరిశీలించారు.. ఈకార్యక్రమంలో ఆర్ఐ గిరియప్ప, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు..


రత్నగిరి సచివాలయంలో సమావేశమైన అధికారులు


భూములను పరిశీలిస్తున్న తహసీల్దార్ షేక్షావలి

# ఉపాధ్యాయుల వేతనాల వ్యవహారంపై ఆందోళన

## 'వేతనాలు నిర్వహణ ఎంపీడీవో కార్యాలయంలోనే కొనసాగాలి.. ఉపాధ్యాయ సంఘాల ఏకగ్రీవ తీర్మానం.. ఎంపీడీవోకు వినతిపత్రం..

**నంబులపూలకుంట, డిసెంబర్ 10:**
మండలవ్యాప్తంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ వేతనాలు, సేవా పుస్తకాల నిర్వహణలో ప్రభుత్వం చేస్తున్న తాజా మార్పులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సంవత్సరాల తరబడి సక్రమంగా ఎంపీడీవో కార్యాలయం ద్వారా నడుస్తున్న ఈ నిర్వహణను ఒక్కసారిగా ఉపాధ్యాయులపై మోపే విధంగా మార్పులు చేయడం పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు. ఈ విషయం పై బుధవారం ఉపాధ్యాయ ప్రతినిధులు ఎంపీడీవో పార్థసారథికి వినతిపత్రం అందజేశారు. వేతనాల ప్రాసెసింగ్ నిలిపివేతపై అసహనం ఉపాధ్యాయులు స్పష్టం చేసిన విషయాల ప్రకారం ఎంపీడీవో కార్యాలయంలో పనిభారం పెరిగిందనే పేరుతో వేతనాల ప్రాసెసింగ్ నిలిపివేయడం తమను ఇబ్బందుల్లో పడేసే చర్య అని పేర్కొన్నారు. వేతనాలు, సేవా పుస్తకాల నిర్వహణ ఇంతకాలం ఎలాంటి అంతరాయం లేకుండా మండల అభివృద్ధి కార్యాలయంలోనే జరుగుతుండగా, హఠాత్తుగా దీనిని ఉపాధ్యాయులపైకి నెట్టడం అప్రామాణికమని తెలిపారు. సేవా పుస్తకాలు ఉపాధ్యాయులే నిర్వహించరాదని ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, ఇప్పుడు తిరిగి ఉపాధ్యాయులే చూసుకోవాలని చెప్పడం విరుద్ధమని, పాలనాపరమైన నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని ఆరోపించారు.
ఉపాధ్యాయుల ప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ "బోధన, తరగతి బోధనకు సంబంధం లేని అనేక పనులు ఇప్పటికే భుజాలపై ఉన్నాయి. ఎన్నికల డ్యూటీలు, ఇతరాత్ర సర్వేలు, ప్రభుత్వం అప్పగించే వివిధ కార్యక్రమాలతో విద్యా కార్యకలాపాలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. అటువంటి సమయంలో వేతనాలు, సేవా పుస్తకాల నిర్వహణను కూడా మా మీద పెట్టడం సబబు కాదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు స్వయంగా ప్రాసెస్ చేయడం, సేవా పుస్తకాలు అప్డేట్ చేయడం వంటి పనులు సమయాన్ని చాలా తీసుకుంటాయని, దీనివల్ల విద్యార్థుల బోధనకు తగినంత సమయం కేటాయించడం కష్టమవుతుందని పేర్కొన్నారు. "విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలంటే, ఉపాధ్యాయులపై అనవసర భారం తప్పించాలి" అని వారు స్పష్టం చేశారు.


ఎంపీడీవోకు వినతి పత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

**ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలి..**
వేతనాల ప్రస్తుత విధానాన్ని మార్చే చర్యలను ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ప్రస్తుత వ్యవస్థను యథాతథంగా కొనసాగించకపోతే, ఈ సమస్యను జిల్లా, రాష్ట్ర పెద్దల దృష్టికి తీసుకెళ్లి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, ఎంఈఓ గోపాల్ నాయక్, రాష్ట్ర కౌన్సిలర్ జవహర్, జిల్లా కౌన్సిలర్ రామాంజనేయులు, రెడ్డప్ప, మురళి, గంగాధర్, కాసిం సాహెబ్, రామమోహన్ తదితర ఉపాధ్యాయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొబ్బరి రైతులకు అవగాహన సదస్సు

## సెంట్రల్ కోకోనట్ బోర్డ్ ఆంధ్ర తెలంగాణ డెవలప్మెంట్ ఆఫీసర్ శరత్ ఆరాధ్య. .

**అమరాపురం, డిసెంబర్ 10:**
మండల పరిధిలో గౌడనకుంట ప్రాథమిక పాఠశాల ఆవరణలో కొబ్బరి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెంట్రల్ కోకోనట్ బోర్డ్ ఆంధ్ర,, తెలంగాణ డెవలప్మెంట్ ఆఫీసర్ శరత్ ఆరాధ్య కొబ్బరి సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీల గురించి అవగాహన కల్పించారు. మడకశిర ఒక్క సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిదారుల రైతు సంఘం అధ్యక్షులు ఉగ్ర నరసింహ అధ్యక్షతన ప్రారంభమైనది. సెంట్రల్ కోకోనట్ బోర్డ్ ఆంధ్ర తెలంగాణ డెవలప్మెంట్ ఆఫీసర్ శరత్ ఆరాధ్య మాట్లాడుతూ కొబ్బరి పంట సాగు విస్తీర్ణత పెంచడానికి కేంద్ర ప్రభుత్వం అనేక రాయితీలతో పాటు రైతులు, రైతు కూలీలకు బీమా సౌకర్యాన్ని కల్పిస్తుందని కొత్తగా కొబ్బరి మొక్కలు సాగు చేసే రైతులకు ఒక్కొక్క మొక్కకు 350 రూపాయలు రాయితీ సొమ్ము అందిస్తుందని తెలిపారు.. రెండున్నర ఎకరాలతో కొబ్బరి పంట సాగు చేసే ఒక ఏడాదికి 56వేల రూపాయలు రాయితీ సొమ్మును వారి బ్యాంక్ ఖాతాకు జమ చేస్తుందని తెలిపారు. రైతులు సంఘాలుగా ఏర్పడి కొబ్బరి మొక్కలు సాగు చేస్తే ఒక హెక్టారులో పంట సాగు చేస్తే 42 వేల రూపాయలు విలువ వైన ఎరువులు ఉచితంగా అందిస్తామని తెలిపారు. 10 మంది రైతులు గ్రూపుగా ఏర్పడితే ఆ గ్రూపుకు కొబ్బరి చెట్లు ఎక్కడానికి అవసరమైన యంత్రాన్ని శిక్షణ ఇస్తూ అందిస్తామని తెలిపారు. కేసర సురక్ష బీమా పథకంలో భాగంగా ప్రతి కొబ్బరి రైతు తోటలో పనిచేసే కూలీలు సంవత్సరానికి 140 రూపాయలు కడితే కోకోనట్ బోర్డ్ 880 రూపాయలు జత చేస్తే ప్రీమియం ప్రభుత్వం అందిస్తుందని, రైతు ప్రమాదవశాత్తు చనిపోయిన, శాశ్వతం అంగవైకల్యం ఏర్పడితే 7 లక్షల రూపాయలు బీమా పరిహారం అందుతుందని, ఆ రైతుకు తోటలో పాముకాటు జరిగిన తోట వద్ద వాహనంలో పోతూ ప్రమాదము జరిగితే ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ప్రతి రైతు స్కీమును సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానం తెలిపారు. ఈ ప్రాంతంలో ఏ ఏ రకాల కొబ్బరి చెట్లు అధిక దిగుబడి ఇస్తాయో అడిగి తెలుసుకున్నారు., వాటిని సాగు చేసుకోవాలని వారు సూచించారు మడకశిర వక్క సుగంధ ద్రవ్యాల రైతు సంఘం అధ్యక్షుడు ఉగ్ర నరసింహ. ఫోన్ నంబర్ 8919945616 , మరియు 9440798591 సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారిని సోఫియా తో పాటు రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సెంట్రల్ కోకోనట్ బోర్డ్ ఆంధ్ర తెలంగాణ డెవలప్మెంట్ ఆఫీసర్ శరత్ ఆరాధ్య



మాట్లాడుతున్న మడకశిర వక్క సుగంధ ద్రవ్యాల రైతు సంఘం అధ్యక్షుడు ఉగ్ర నరసింహ

# మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

## డిఎంహెచ్ఓ ఫైరోజ్ బేగం..

**అగళి, డిసెంబర్ 10:**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి ఫైరోజ్ బేగం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు.జబ్బులకు తగ్గట్టు మందులు ఆసుపత్రిలో ఉన్నాయా లేదా తదితర విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రక్తనమునా పరీక్షల గదిలోకి వెళ్లి రికార్డులను పరిశీలించారు 24 గంటలు ఆసుపత్రిలో సిబ్బంది రాత్రిపూట కూడా అందుబాటులో ఉంటారని ఇద్దరు స్టాఫ్ నర్స్ లలో రెండు షిఫ్ట్ లలో ఒకరు రాత్రిపూట కూడా సేవలు అందిస్తారని వారు డ్యూటీ లో ఉన్నప్పుడు రిలీవర్ వచ్చేంతవరకు తప్పక డ్యూటీలో ఉండాల్సిందేనని నా టైం అయిపోయిందని వెళ్లడానికి వీలులేదని ఎట్టి పరిస్థితుల్లోనూ పిహెచ్ సి సెంటర్ను మూసి వేయడానికి ఎటువంటి పర్మిషన్ కు వీలులేదని తెలిపారు. ఇటీవల మన కమిషనర్ పల్నాడు జిల్లా పర్యటన లో ఒక పిహెచ్ సి ని సిబ్బంది క్లోజ్ చేసుకుని వెళ్ళిపోతే మొత్తం సిబ్బందిని సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా సిబ్బందిని డిఎంహెచ్ఓ ఆదేశించారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ లు శివానంద, చిదానందప్ప, భూషణ్ నాయక్, ఫార్మాసిస్ట్ స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ ఫైరోజ్ బేగం


డాక్టర్ శివానందతో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ ఫైరోజ్ బేగం

# పత్తి , మొక్కజొన్న, అరటికి మద్దతు ధర అమలు చేయాలి

**సోమందేపల్లి, డిసెంబర్ 10:**
భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమందేపల్లి మండల సమితి ఆధ్వర్యంలో రైతులను ఆదుకోవాలని సోమందేపల్లి మండల ఉప తహసీల్దార్ రెడ్డి శేఖర్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పత్తి మొక్కజొన్న అరటి తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని భూములేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని అందుకుగాను 6 కోట్లు 70 లక్షల కోన సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పిరాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తోందన్నారు. కనీసం గోన సంచులను రైతాంగానికి అందించడంలో విఫలం అవుతుందన్నారు. తేమశాతం పేరుతో ధాన్యం రంగు మారిందని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక షరతులు పెడుతున్నారన్నారు. కనీసం పంటలను ఆరబెట్టుకోవడానికి తడవకుండా కాపాడుకోవడానికి టార్పాలను ఇవ్వడం లేదన్నారు. పత్తి కొనుగోలు విషయంలో పీఎం మ్యాప్ సీఎం మ్యాప్ పేరుతో అనేక ఇబ్బందులు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల 50 హెక్టార్లు మొక్కజొన్న పంట రైతులు సాగు చేశారన్నారు. 13 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా మద్దతు ధర క్వింటాలకు,2400, ఉన్నప్పటికీ వ్యాపారులు మార్కెట్లో,1600 నుంచి,1700, మధ్యలో కొనుగోలు చేస్తున్నారన్నారు. మొక్కజొన్న కొనుగోలు చేయడానికి ఇంతవరకు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు ఖరీఫ్ ప్రారంభం నుండి పత్తి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. రాయలసీమ జిల్లాల్లో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కిలో అరటి పండ్లకు 50 పైసలు ధర కూడా రావటం లేదన్నారు. వ్యాపారస్తులు సిండికేట్గా మారి రైతులు ఆదాయాన్ని గండి కొడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో అరటి రైతులు ఉన్నారు దేశ రైతాంగానికి నష్టం చేసే విధాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయన్నారు. దీంతో రైతు కుటుంబాలు కుదేలు అవుతున్నాయ న్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్ సహాయ కార్యదర్శి అంజనమ్మ, సిపిఐ మండల సభ్యులు శ్రీకాంత్, చంద్రశేఖర్, మల్లేష్, సునీల్, రాజేష్, అనిల్, మహిళా సభ్యురాలు, నూర్జాన్, లక్ష్మీ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఉప తహసీల్దార్ రెడ్డి శేఖర్‌కి వినతిపత్రం అందిస్తున్న సిపిఐ నేతలు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

*ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి*

**పుట్టపర్తి , డిసెంబర్ 10:**
పుట్టపర్తి నియోజకవర్గంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. పుట్టపర్తి మున్సిపాలిటీలోని సాయి అరామం లో ఆటో కార్మికులు, పూల వ్యాపారులు పండ్ల వ్యాపారులు లతో ట్రాపిక్ సమస్యలపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశం అనంతరం నియోజకవర్గంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులను పంపిణీ చేశారు. పుట్టపర్తి నియోజకర్గానికి చెందిన రామచంద్ర కు రూ.20524 లు ,వడ్డీ గంగమ్మ రూ.81,351 లు , రసూల్ బి రూ.20వేలు , లక్ష్మీనరసమ్మ రూ. 20,541,చలపతి రూ.54,811 లు కృష్ణవేణి రూ.25,178 లను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మండల కన్వీనర్లు బోయ రామాంజనేయులు, సామకోటి ఆదినారాయణ, రామారావు గంగాధర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి ప్రతిష్ట పెంచేలా కలసికట్టుగా ముందడుగు

*ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి..*
*మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి..*

**పుట్టపర్తి , డిసెంబర్ 10:**
సత్య సాయి బాబా నడయాడిన ప్రశాంతమైన పుట్టపర్తికి ప్రపంచ ఖ్యాతి లభించేలా మనందరం సమిష్టితో ముందడుగు వేద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో సత్యసాయి భక్తులకు ఎదురవుతున్న ట్రాపిక్ సమస్యలపై ఆటో కార్మికులు, పూల వ్యాపారులతో పుట్టపర్తి డీఎస్పీ విజయకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. పుట్టపర్తి ప్రతిష్టను పెంచే విధంగా అందరం కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెబుదామని పేర్కొన్నారు. సత్యసాయి మహా సమాధిని దర్శించుకొనేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆటోలు క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గత నెలలో పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించామని అందుకు అన్ని సహాయ సహకారాలు అందించిన పుట్టపర్తి ప్రజలకు ,సత్యసాయి భక్తులకు ,సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఆర్ జె రత్నాకర్ గారు ,ట్రస్ట్ సభ్యులు, జిల్లా కలెక్టర్,ఎస్పీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. అలాగే ముఖ్య పాత్ర పోషించిన పోలీస్ ,మీడియా ,రెవిన్యూ, మున్సిపల్ ,పంచాయతీ రాజ్ ,ఇరిగేషన్ ,ఆర్ డబ్లూ ఎస్ ,ఆర్టీసీ ,పారిశుద్ధ కార్మికులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పుట్టపర్తిలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ఆటో డ్రైవర్లు ప్రతిఒక్కరు క్రమశిక్షణగా వ్యవహరించాలని, ప్రపంచ ప్రఖ్యాత గాంచిన పుట్టపర్తి ఖ్యాతిని మరింత పెంచుదామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి శతజయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ గారు ,ఎస్పీ సతీష్ కుమార్ గారు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆటో కార్మికులు డ్రైవింగ్ లైసెన్సు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని కోరారు. ఇవన్నీ ఉండడంవల్ల ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబానికి భీమా సౌకర్యం లభిస్తుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆటో కార్మికులకు రూ.15 వేలు ఆర్థిక సాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. సత్యసాయి ఆశీస్సులతో పుట్టపర్తిని ప్రశాంతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రజల సహకారంతో మారుద్దామని పిలుపునిచ్చారు. మన పుట్టపర్తి ప్రశాంత వాతావరణం నియోజకవర్గం లో కూడా కలిగి ఉండాలని సత్యసాయి బాబా ను కోరుకుంటున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తినీ ప్రపంచ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో కొత్తచెరువు,,పుట్టపర్తి ,బుక్క పట్నం మండలాలను కలుపుతూ పుట్టపర్తిని పెద్ద నగరంగా మార్చి పుట్టపర్తి పర్యాటక కేంద్రంగా మార్చేందుకు డి పి ఆర్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించినట్లు తెలిపారు. పుట్టపర్తిలో ఆటో కార్మికులు ఎంతో క్రమశిక్షణతో పుట్టపర్తి ప్రశాంతతను ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు. పుట్టపర్తిలో ట్రాపిక్ సమస్య లేకుండా పోలీసులు తీసుకొనే చర్యలకు మనం సహకారం ఇద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ ఆర్డిఓ సువర్ణ మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ పుట్టపర్తి అర్బన్ సీఐ శివ రామాంజనేయులు రూరల్ సీఐ సురేష్,పుట్టపర్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు మాధవ్‌ని కలిసిన కదిరి ఎమ్మెల్యే కందికుంట


**కదిరి, డిసెంబర్ 10:**
రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు మాధవ్‌ని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. "అటల్- మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా ధర్మవరంలో మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారీ వాజపేయి విగ్రఏహావిష్కరణకు వచ్చిన మాధవ్‌ని కదిరి మాజీ శాసనసభ్యులు ఎమ్మెస్ పార్థసారథి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువతో సన్మానించారు.






# అఖండ -2 తో పలు సినిమాలు వాయిదా

టాలీవుడ్ మాస్ యాక్షన్ జానర్‌లో భారీ అంచనాలు సెట్ చేసిన నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం 'అఖండ 2: తాండవం' 12 నుంచే ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ వాయిదా పడిన తర్వాత మరింత హైప్‌ను సొంతం చేసుకుంది. చివరకు డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్ షోలు, 12 నుంచి ఫుల్ ఫ్లెడ్జ్ రిలీజ్ అని అధికారికంగా ప్రకటించడంతో, ఇప్పటికే ఆ తేదీకి షెడ్యూల్ చేసుకున్న పలు చిత్రాల విడుదల తేదీలలో మార్పులు చేసుకోక తప్పలేదు. అఖండ 2 రిలీజ్ డేట్‌ను ప్రకటించే వరకు ఇతర సినిమాలన్నీ సస్పెన్స్‌లో పడిపోయాయి. అఖండ 2..డిసెంబర్ 12కా లేదంటే , క్రిస్మస్ సీజన్‌లో విడుదలవుతుందో తెలియక ఆ సమయంలో రిలీజ్‌కి సిద్ధమైన పలు సినిమాలు తమ విడుదల తేదీలను మార్చుకోవాలా లేదా అనే సందిగ్ధతలో ఉన్నాయి. ఆ సమయంలో, బాలయ్య సినిమాపై క్లారిటీ వచ్చిన వెంటనే కొన్ని నిర్మాణ సంస్థలు తమ ప్లాన్‌లను మార్చేశాయి. డిసెంబర్ 12న రావాల్సిన రోషన్ కనకాల-సందీప్ రాజ్ కాంబినేషన్ చిత్రం 'మోగ్లీ' ఒక రోజు వెనక్కి తగ్గి డిసెంబర్ 13కి మారింది. నందు నటించిన 'సైక్ సిద్దార్థ్' అయితే ఏకంగా నూతన సంవత్సర కానుకగా జనవరి 1 న రిలీజ్‌కి సిద్ధమైంది.ఇక ఈ జాబితాలో సూపర్ స్టార్ రజినీకాంత్ చిత్రం కూడా చేరింది. రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా తెలుగు స్టేట్స్‌లో శంకర్ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హిట్ చిత్రం 'శివాజీ' ని రీరిలీజ్ చేయాలని అనుకున్నారు. కాని అఖండ 2 ప్రభావంతో ఆ చిత్రం కూడా వాయిదా పడింది. ఈ పరిణామాలు చూస్తుంటే మార్కెట్‌లో అఖండ 2 హవా ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది.




బాలయ్య-బోయపాటి కాంబో ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన నేపథ్యంతో ఈ సినిమా పై అపారమైన అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ప్రశ్న ఒక్కటే వారం ఆలస్యంగా వస్తున్న అఖండ 2 ఈ భారీ హైప్‌ను నిలబెట్టుకుంటుందా? బాక్సాఫీస్ వద్ద అదే స్థాయి తాండవం చేస్తుందా? అన్నది మరో 24గంటల్లోనే తేలనుంది.

# త్రివిక్రమ్, వెంకటేష్ ఆదర్శ కుటుంబం




త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ కథానాయకుడిగా రూపొందుతున్న మూవీని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు 'ఆదర్శ కుటుంబం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'హౌస్ నం47 ' అనేది ఉప శీర్షిక. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన తర్వాత దీనికి సంబంధించిన ఎన్నో పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. వాటికి చెక్ పెడుతూ ఈ టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. అలాగే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ బుధవారం నుంచి ప్రారంభమైనట్లు తెలుపుతూ వెంకటేశ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. వచ్చే ఏడాది వేసవిలో దీన్ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. తాజాగా పంచుకున్న ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ సింపుల్‌లుక్‌లో మధ్యతరగతి వ్యక్తిగా ఆకట్టుకుంటున్నారు. సంచలన విజయం సాధించిన 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత వెంకటేశ్ సోలోగా నటిస్తున్న సినిమా ఇదే. వెంకటేశ్ కథానాయకుడిగా ఇదివరకు వచ్చిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. త్రివిక్రమ్ గత చిత్రాల్లాగే ఇందులోనూ ఇద్దరు నాయికలకు అవకాశమున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆ పాత్రల కోసం త్రిష, నిధి అగర్వాల్‌తో పాటు రుక్మిణీ వసంత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం బలంగా వినిపిస్తోంది. దీనితో పాటు వెంకటేశ్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబోలో రానున్న 'మన శంకర వరప్రసాద్'లో అతిథి పాత్రలో కనిపించనున్నారు. అలాగే 'దృశ్యం -3'తో మరోసారి థ్రిల్ పంచనున్నారు.

# వారణాసిలో యుగయుగాల చరిత్ర

ఐదు అవతారాల్లో కనిపించనున్న మహేశ్... సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి కలయికలో రూపొందుతున్న పాన్ వరల్డ్ చిత్రం 'వారణాసి' మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇండియన్ సినిమా చరిత్రలోనే రికార్డు స్థాయి బ్జడెట్‌తో నిర్మాణం జరుపుకుంటున్న ఈ ప్రాజెక్ట్‌ను గ్లోబల్ ఆడియెన్స్‌కు చేరవేయాలనే లక్ష్యంతో రాజమౌళి ప్రతి ప్రమోషన్‌ను అత్యున్నత స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇక ఇదిలా ఉంటే వారణాసికి సంబంధించిన మరో వార్త కూడా నెట్టింట వైరల్‌గా మారింది.చిత్రంలో మహేష్ ఏకంగా ఐదు అవతారాల్లో కనిపించబోతున్నాడని అంటున్నారు. సినిమాలో చాలా యుగాలు చూపించబోతున్న నేపథ్యంలో యుగానికి ఓ అవతారంలో మహేష్ కనిపిస్తాడా అని ముచ్చటించుకుంటున్నారు. గెటప్స్ ఏంటో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే . రాజమౌళి అయితే వీటిని ఇప్పట్లో రివీల్ చేసే అవకాశం అసలు లేదు. వారణాసిలో మహేష్ రెండు లుక్స్ లో కనిపించబోతున్నారనే క్లారిటీ ఇప్పటికే ఉంది. రుద్ర అనే పాత్రతో పాటు రాముడిగా కనిపించి మహేష్ అలరించనున్నాడు.ఇదే క్రమంలో తాజాగా సోషల్ మీడియాలో వెలుగుచూసిన కొన్ని ఫోటోలు భారీ హంగామా సృష్టించాయి. లాస్ వెగాస్‌లోని ప్రపంచ ప్రసిద్ధ స్పియర్ బాల్‌పై 'వారణాసి' గ్లింప్స్ ప్రదర్శించారన్న న్యూస్ విపరీతంగా వైరల్ అయింది.స్పియర్ బాల్‌పై మహేష్ బాబు విజువల్స్ తిరుగుతున్నట్లు కనిపించే ఆ ఫోటోలు నెట్టింట్లో వేగంగా స్ప్రెడ్ కావడంతో అందరు నిజమేనని నమ్మారు. కాని వాస్తవానికి అవి అసలు నిజం కావని తర్వాత తేలింది. ఆ ఫుటేజ్, ఫోటోలు అన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించినవి మాత్రమే అని పరిశీలనలో బయటపడింది. దీంతో చాలామంది అభిమానులు, నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే స్పియర్ బాల్‌పై ప్రమోషన్ చేయడం అసాధ్యమేమి కాదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ బ్రాండ్లు, సినిమాలు అక్కడ తమ కంటెంట్‌ను ప్రదర్శిస్తున్న దృష్ట్యా, సరైన మొత్తాన్ని చెల్లిస్తే 'వారణాసి' టీమ్ కూడా భవిష్యత్తులో అలాంటి గ్లోబల్ ప్రమోషన్ చేయవచ్చని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.